News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :21 | ఖమ్మం | గురువారం,మార్చి 7, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## కలిసికట్టుగా కరువును ఎదుర్కొందాం

ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది

ఆన్ లైన్‌లో 'రైతు నేస్తం' ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి




**సీకే న్యూస్ హైదరాబాద్ :**కరువు వచ్చినా.. ఎంత కష్టం వచ్చినా రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో కరువు పరిస్థితులున్నాయని, కలిసికట్టుగా కరువును ఎదుర్కొందామని సీఎం పిలుపునిచ్చారు. ఏడాదిగా సరైన వర్షపాతం లేకపోవటంతో రిజర్వాయర్లలో నీళ్లు అడుగంటుతున్నాయని , అందుకే అన్ని ప్రాంతాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. రిజర్వాయర్ల నుంచి నీళ్లను విడుదల చేయాలని కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్నగర్ ప్రాంతంలోని రైతులు, నాయకులు డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. రైతులందరూ పరిస్థితిని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎండాకాలంలో తాగునీటి కష్టాలు రాకుండా చూడాల్సిన అవసరముందని, అందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి బుధవారం ఉదయం తన నివాసం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ సెక్రెటరీ, కమిషనర్? రఘునందనరావు, డైరెక్టర్? గోపి, రైతు సంఘాల ప్రతినదులు సుంకెట అన్వేష్ రెడ్డి,

వివరాలు 2లో..



# బీఆర్ఎస్ అంటే బిల్లా, రంగా సమితి

హరీష్ బిల్లా.. కేటీఆర్ రంగా

నేను గదిలో ప్రధానికి వినతిపత్రం ఇవ్వలేదు

నిండు సభలో అడిగాను ..?

పాలమూరు సభలో సీఎం రేవంత్ రెడ్డి

**సీకే న్యూస్ హైదరాబాద్ :**నేను గదిలో ప్రధాని మోదీకి వినతిపత్రం ఇవ్వలేదని, నిండుసభలో ఇచ్చానని సీఎం రేవంత్? రెడ్డి పరోక్షంగా బీఆర్?ఎస్?పై విమర్శలు చేశారు. పాలమూరులో నిర్వహించిన ప్రజా దీవెన సభలో సీఎం రేవంత్? రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు. పదవులు శాశ్వతం కావు కార్యకర్తలే కాంగ్రెస్?కు ముఖ్యమని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. అప్పట్లో పాలమూరు బిడ్డ బూర్గుల రామకృష్ణారావును దివంగత ప్రధాని నెహ్రూ ముఖ్యమంత్రిని చేశారని గుర్తు చేశారు. తాను తండ్రి పేరు చెప్పుకుని రాజకీయాలు చేయట్లేదని అన్నారు. పాలమూరులో నిర్వహించిన ప్రజా దీవెన సభలో సీఎం రేవంత్? రెడ్డి పాల్గొన్నారు. ఈ భారీ బహిరంగ సభలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పాలమూరు పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి వంశీచందర్?, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్? రెడ్డి మాట్లాడుతూ ఎందుకు నీకు, ఈ రాజకీయాలని చాలా మంది నాతో అప్పుడు అన్నారని నాటి విషయాలను గుర్తు చేసుకున్నారు. మొదటిసారి జడ్పీటీసీగా నన్ను పాలమూరు ప్రజలు గెలిపించారన్నారు. మా తాతలు, ముత్తాతలు సీఎంలు కాదు, నాకు కోట్ల రూపాయలు ఇవ్వలేదని తెలిపారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించానని వివరించారు. నా పూర్వీకులు రాజకీయ నాయకులు, సీఎంలు కాదని తెలిపారు. "మీరే నన్ను 2007లో ఎమ్మెల్యే చేశారు. 2014లో నన్ను మళ్లీ గెలిపించారు.

వివరాలు 2లో..

## పూర్తయిన మేడారం హుండీ లెక్కింపు...

## రూ.13.25 కోట్ల ఆదాయం



- 540 హుండీలను వారం రోజుల పాటు లెక్కించిన అధికారులు
- క్రితంసారి కంటే రూ.1.79 కోట్ల ఆదాయం ఎక్కువ వచ్చినట్లు వెల్లడి
- హన్మకొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఎనిమిది రోజుల పాటు మేడారం హుండీల లెక్కింపు

**సీకే న్యూస్ హైదరాబాద్ :** మేడారం సమ్మక్క సారక్క జాతర హుండీ లెక్కింపు పూర్తయింది. మొ త్తం 540 హుండీలను వారం రోజుల పాటు లెక్కించారు. హుండీల ద్వారా రూ.13.25 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. 2022 మేడారం జాతర కంటే ఈ ఏడాది జాతరకు రూ.1.79 కోట్ల ఆదాయం ఎక్కువగా వచ్చినట్లు తెలిపారు. హన్మకొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఎనిమిది రోజుల పాటు మేడారం హుండీలను లెక్కించారు.ఫిబ్రవరి 21వ తేదీ నుంచి

వివరాలు 2లో..

## వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభం.. జాతికి అంకితం చేసిన సీఎం జగన్

- నాడు తండ్రి వైఎస్ఆర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- నేడు కొడుకు జగన్ సీఎం హోదాలో ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం
- దశాబ్దాల కల సాకారమైందని సీఎం జగన్ హర్షం

వివరాలు 2లో..



## కారు, ఏనుగు ఆగమాగం.. బీఆర్ఎస్ కు కోనేరు కోనప్ప రిజైన్?



- ఇరు పార్టీల్లో పొత్తు తెచ్చిన తంటా
- ఆర్ఎస్పీ డెసిషన్ పైనా విమర్శలు
- ఏనుగును వీడే యోచనలో పలువురు

**సీకే న్యూస్ హైదరాబాద్ :** కారు, ఏనుగు పొత్తుల వ్యవహారం ఇరు పార్టీలకు చిక్కులు తెచ్చిపెడుతోం ది. సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కారు దిగేందుకు రెడీ అయ్యారు. ఇవాళ తన అనుచరులతో హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సాయంత్రానికి తన రాజకీయ భవితవ్యంపై క్లారిటీ ఇస్తానని చెబుతున్నారు. బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్ఎస్పీ సిర్పూర్ నుంచి బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేసిన విషయం తెలిసిందే. ఇక్కడి నుంచి బీజేపీ అభ్యర్థి పాల్వాయి హరీశ్ బాబు గెలిచారు. హరీశ్ బాబుకు 63,702 ఓట్లు

వివరాలు 2లో..

## సందేశ్‌ఖాలీతో టీఎంసీ ఖాళీ!



- ఈ తుఫాన్ బెంగాల్ అంతటా ఆవరిస్తుంది
- నారీశక్తితో ఆ పార్టీ పతనం ఖాయం: ప్రధాని
- రాష్ట్రంలో పేద మహిళలపై అఘాయిత్యాలు
- నేరగాళ్లకే మమత సర్కారు రక్షణ
- అందుకే హైకోర్టు, సుప్రీంలో ఎదురుదెబ్బలు
- అయినా దోషులను అరెస్టు చేయని వైనం
- బారాసాత్ ర్యాలీలో ప్రధాని మోదీ ధ్వజం
- కోల్‌కతాలో నదీగర్భ మెట్రోకు శ్రీకారం

**సీకే న్యూస్ హైదరాబాద్ :** నారీశక్తితో బెంగాల్లోని మమతా బెనర్జీ సారథ్యంలోని పాలక టీఎంసీ పతనం ఖాయమని ప్రధాని మోదీ అన్నారు. నదీతీర ద్వీపం సందేశ్‌ఖాలీలో ఆ పార్టీ నేతల అఘాయిత్యాలు రాష్ట్రంలో, దేశంలో మహిళలను ఆగ్రహోదగ్రులను చేసిందని.. బెంగాల్‌వ్యాప్తంగా ఆవరించిన ఈ తుఫాన్ ధాటికి టీఎంసీ అంతరిస్తుందని స్పష్టం చేశారు. బుధవారం ఆయన కోల్‌కతాలో హుగ్లీ నదీగర్భంలో నిర్మించిన మెట్రో రైలును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బారాసాత్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మమత సర్కారు తీరుపై విరుచుకుపడ్డారు. సందేశ్‌ఖాలీలో మహిళలపై అఘాయిత్యాలు సిగ్గుచేటన్నారు. అక్కడి మహిళలపై టీఎంసీ నేత

వివరాలు 2లో..

## మేడిగడ్డ మరమ్మతులకు సిద్ధం..

## NDSA రిపోర్ట్ వచ్చాకే రిపేర్లు



**సీకే న్యూస్ హైదరాబాద్ :** మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మ తులకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అయితే ఎన్డీఎస్ఏ కమిటీ రిపోర్ట్ వచ్చేవరకు ఎలాం టి రిపేర్లు చేయబో మన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకే ఎన్డీఎ స్ఏ కమిటీ పర్యటిస్తుం దని తెలిపారు. మార్చి 7న ఉదయం మెడిగడ్డ, అనంతరం

వివరాలు 2లో..

## రాష్ట్రంలో మరో 20 ఏండ్లు అధికారం మాదే



**సీకే న్యూస్ హైదరాబాద్ :** రాష్ట్రంలో మరో 20 ఏండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ ప్రజా దీవెన సభలో మాట్లాడిన ఆయన.. తెలంగాణలో ప్రజా పాలన ఉందన్నారు. ఏ ఊరుకెళ్లినా ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. అప్పులకు మిత్తికట్టుకుంటూ సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామన్నారు. దేశంఈ స్థితిలో ఉండటానికి

వివరాలు 2లో..

# బీఆర్ఎస్ అంటే బిల్లా, రంగా సమితి

- మొదటి పేజి తరువాయి

మల్కాజ్?గిరి గెలుపుతోనే సోనియాగాంధీ నన్ను పీసీసీ అధ్యక్షుడిగా చేసింది. రాష్ట్ర అభివృద్ధిపై సభ ముఖంగా పీఎంను నిలదీశాను. ప్రధానికి ఎందుకు వినతిపత్రాలు ఇచ్చారని కొందరు మాట్లాడుతున్నారు. నేను గదిలో వినతిపత్రం ఇవ్వలేదు, నిండు సభలో అడిగాను. అతిథి మన రాష్ట్రానికి వస్తే గౌరవించడం మన ఆచారం. విజ్ఞతతో కూడని వినతిపత్రాలు దేశ ప్రధానికి ఇచ్చా." బీఆర్?ఎస్ అంటే బిల్లా, రంగా సమితి అని హరీశ్?రావు, కేటీఆర్?ను చూస్తే బీఆర్?ఎస్? బిల్లా, రంగా సమితి అనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్? విమర్శించారు. అధికారం పోగానే బీఆర్?ఎస్? నేతలు మతిభ్రమించి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలోని మోదీతోనైనా, రాష్ట్రంలోని కేడీతోనైనా కొట్లాడతానని మాటిచ్చారు. పాలమూరును అభివృద్ధి వైపు నడిపించే బాధ్యత నాది అని సీఎం అన్నారు. తెలంగాణ ప్రజల కష్టాలు తొలగించేందుకు సోనియా గాంధీ రాష్ట్రం ఇచ్చారన్నారు. "2024 నుంచి 2034 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్? ప్రభుత్వమే ఉంటుందని, టీడీపీ, కాంగ్రెస్?, బీఆర్?ఎస్? పార్టీలు పదేళ్ల చొప్పున ఈ రాష్ట్రాన్ని పాలించాయి. కాంగ్రెస్? కూడా పదేళ్లు అధికారంలో ఉండి తీరాలి. ఈ ప్రభుత్వాన్ని కూలదోసే దమ్ము ఎవరికీ లేదు. ఎవరైనా తోక జాడిస్తే కత్తిరించే కత్తెర నా చేతిలోనే ఉంది. కేడీ, మోదీ కలిసి ఎస్సీలకు అన్యాయం చేశారు. రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు

గెలిపించేంత వరకు కార్యకర్తలు విశ్రమించవద్దు. పాలమూర-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు. పదేళ్లు గడిచినా ప్రధాని మోదీ తన హామీని నెరవేర్చలేదు. రాష్ట్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురాని బీజేపీ నేతలకు ఓటు అడిగే హక్కు లేదు..

# కలిసికట్టుగా కరువును ఎదుర్కొందాం

- మొదటి పేజి తరువాయి

నల్లమాల వెంకటేశ్వరరావు, వై వెంకటేశ్వరరావు సచివాలయం నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి పలువురు రైతులు కాన్ఫరెన్స్ లో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. తాము పండిస్తున్న పంటల ద్వారా లాభాలు సాధిస్తున్న తీరును వివరించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2601 రైతు వేదిక లకు వీడియో కాన్ఫరెన్స్ అను సంధానం చేసి నేరుగా రైతుల సమస్యల ను పరిష్కరించేందుకు ప్రభుత్వం వినూత్నంగా ఈ కార్యక్రమం చేపట్టింది. తొలి విడతగా ప్రయోగాత్మకంగా 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను నెలకొల్పింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం సహకారంతో రాష్ట్ర వ్యవసాయశాఖ రూ.97 కోట్లతో ఈ కార్యక్రమం చేపట్టింది. దీంతో రాష్ట్ర అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులు నేరుగా గ్రామాల్లో, పంట పొలాల్లో ఉండే రైతులతో ముఖాముఖి మాట్లాడి వాళ్ల సమస్యలను తెలుసుకుంటుంది. పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలతో పాటు అధునాతన మెలకువలను ఎప్పటికప్పుడు వారికి అందిస్తుంది. ఆదర్శ రైతుల తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేందుకు వీలు కల్పిస్తుంది. వీడియో కాన్ఫరెన్స్ లో చేపట్టిన ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు.

ప్రతి సీజన్లో రైతులు ఎదుర్కునే సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఎప్పటికప్పుడు వాళ్లకు సలహాలు సూచనలిచ్చేందుకు రైతు నేస్తం ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. నేరుగా రైతులు వ్యవసాయ నిపుణులతో మాట్లాడేందుకు వీలు కలుగుతుందన్నారు. ప్రభుత్వమే ప్రజల దగ్గరికి వెళ్లాలని, అందులో భాగంగానే రైతుల సమస్యలను తెలుసుకోవాలనే ఆలోచనతో వ్యవసాయ శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. రైతులతో కలిసి మెలిసి భవిష్యత్ కార్యక్రమాలను తమ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. విత్తనాలు, ఎరువులు, ఏ పంట వేయాలనేది మొదలు పండించిన పంట ఉత్పత్తులను అమ్ముకునేంత వరకు ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు.

రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కాకుండా లాభసాటి ధర రావాలనే ఆలోచనతో ప్రభుత్వం కార్యాచరణ చేస్తోందన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతులకు విత్తనాలు అందుబాటులోకి తీసుకురావటం, ఐకేపీ సెంటర్లు, మార్కెట్ యార్డుల ద్వారా పంట ఉత్పత్తుల కొనుగోలు కార్యక్రమాలన్నీ చేపడుతుందన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 26 రకాల పంటలు పండటానికి అనుకూలమైన భూములు, వాతావరణం ఉందని, కేవలం వరి లేదా పత్తి మిర్చీ పంటలకే పరిమితం కావద్దని రైతులకు సీఎం సూచించారు. ఇతర పంటలు సాగు చేయాలని, పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. తక్కువ నీళ్లతో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడి, ఎక్కువ లాభాలు వచ్చేలా పంటలను ప్రణాళిక చేసుకోవాలని చెప్పారు.

వ్యవసాయ శాఖ చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, దీంతో తమ సమస్యలను సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావచ్చని అన్నారు. ప్రస్తుతం 110 సెంటర్లలో ప్రయోగాత్మకంగా అమలు చేసిన ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో అన్ని గ్రామాలకు విస్తరిస్తామని చెప్పారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన సూచనలతో ప్రభుత్వం ఇటీవలే పంటల బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చిందని గుర్తు చేశారు. రైతులు ఏదైనా ఆపదతో చనిపోతే ఆ కుటుంబాన్ని రైతు బీమా పథకం ఆదుకుంటుందని అన్నారు. రైతులు ధీమాగా బతికేందుకు వీలుగా పంటల బీమా పని చేస్తుందని చెప్పారు. పంట పెట్టుబడి పెట్టినప్పటి నుంచి కరువు వచ్చినా, వరద వచ్చినా నష్టపరిహారం అందుతుందని, రైతులు పెట్టిన పెట్టుబడి వారికి తిరిగి వస్తుందని అన్నారు. దీంతో రైతులు ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి ఉండదన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా రైతులు ధైర్యం కోల్పోవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం అన్నారు.

# తల్లాడ మండలంలో 3.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి

- ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తాం
- మంత్రుల సహకారంతో పట్టుబట్టి నిధులు తీసుకొచ్చా..
- అన్నారుగూడెంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి





ఖమ్మం/ తల్లాడ మార్చి 6 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ )

తెలంగాణలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు. బుధవారం తల్లాడ మండలంలో 3.50 కోట్ల అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పినపాక, మంగాపురం, నారాయణపురం, మల్లవరం, అన్నారుగూడెం, రామచంద్రపురం గ్రామాల్లో ప్రారంభోత్సవాలు ఆమె చేతులమీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నారుగూడెంలో మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల సహకారంతో పట్టుబట్టి నియోజకవర్గానికి అధికంగా నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ ఒక్క రోజే తల్లాడ మండలంలో 3న్నర కోట్లకు ప్రారంభం చేశానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు కూడా హామీలను అమలు చేసుకుంటూ వస్తుందన్నారు. 5వ హామీగా ఈ నెల 11న భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లాంచనంగా ప్రారంభిస్తారని తెలిపారు. నియోజకవర్గానికి కూడా గృహలక్ష్మీ ద్వారా 3500 ఇండ్లు మంజూరయ్యాయని, అర్హులైన పేదలను గుర్తించి వారికి అందస్తామని తెలిపారు. ప్రభుత్వం పెద్దలందరితో మాట్లాడి రానున్న రోజుల్లో కూడా అందరి సహకారంతో సత్తుపల్లి నియోజక వర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దానని సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటి కొండపల్లి శ్రీదేవి, పంచాయతీరాజ్ ఏఈ అశోక్, ఎస్సై కొండలరావు, ఎంపీటీసీలు దగ్గుల రఘుపతి రెడ్డి, గోవిందు విజయమ్మ, మాజీ సర్పంచులు మారెళ్ళ మమత, పొట్టేటి సంధ్యారాణి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, దుండేటి వీరారెడ్డి వేమిరెడ్డి, కృష్ణారెడ్డి, గుర్రం శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, బొడ్డు వెంకటేశ్వరరావు, బొడ్డు రామ్ లక్ష్మణ్, పస్తం గురుస్వామి, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు,మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, తుమ్మలపల్లి రమేష్, మారెళ్ళ మల్లికార్జునరావు,

మాజీ ఉపసర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, పొన్నం కృష్ణయ్య,దుగ్గిన్ని గోపయ్య, ఆపతి రామారావు, శాందీపులు, మదనయ్య, మారెళ్ల వెంకటయ్య,బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కోసూరు వెంకటేశ్వరరావు,బీసీ నాయకులు రాఘవ,గోవిందు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సందేశ్‌ఖాలీతో టీఎంసీ ఖాళీ!

- మొదటి పేజి తరువాయి

షాజహాన్ షేక్, ఆయన అనుచరుల లైంగిక వేధింపులు, భూకబ్జాలను ప్రస్తావిస్తూ.. బాధిత మహిళల పక్షాన నిలవకుండా నేరగాళ్లకే మమత సర్కారు దన్నుగా ఉంద ని ధ్వజమెత్తారు. 'టీఎంసీ నేతలు పేద దళిత, గిరిజన మహిళలు, సోదరీమణులపై అత్యాచారాలు సాగిస్తున్నారు. ఇది చూసి బెంగాల్, భారత మహిళలు రగిలిపోతున్నారు. ఈ తుఫాను బెంగాల్ మొత్తం ఆవరించి టీఎంసీని భూస్థాపితం చేస్తుంది' అని హెచ్చరించారు. 'ఒకప్పుడు మహిళల సాధికారతకు బెంగాల్ దిక్సూచిగా నిలిచింది.. ఇప్పుడు టీఎంసీ పాలనలో మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా యి. సందేశ్‌ఖాలీలో జరిగిన ఘటనలు సమాజాన్ని తలదించుకునేలా చేస్తున్నాయి. కానీ మహిళల దుఃఖం టీఎంసీ ప్రభుత్వానికి పట్టదు. పైగా నేరగాళ్లను కాపాడుతోంది. కోర్టులు జోక్యం చేసుకున్నా.. నిందితుల అరెస్టును అడ్డుకుంటోంది.

అందుకే మొద ట కలకత్తా హైకోర్టులో, తర్వాత సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బలు తగిలాయి' అని చెప్పారు. మహిళల రక్షణకు కేంద్రం హెల్ప్‌లైన్ ప్రారంభించిందని.. అత్యాచార నేరాలకు మరణశిక్ష విధించే సెక్షన్లు తీసుకొచ్చిందని గుర్తుచేశారు. ఈ హెల్ప్‌లైన్ బెంగాల్లో అమలు కాకుండా మమత సర్కారు అడ్డుకుందన్నారు. ప్రజలు విపక్ష 'ఇండియా' కూటమిని తిరస్కరించి బీజేపీకి ఓటువేయాలని పిలుపిచ్చారు. తనకు కుటుంబం లేదని ఆర్‌జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలను మోదీ మరోసారి ప్రస్తావించారు. 140 కోట్ల మంది భారతీయులు తన కుటుంబమేన్నారు. 'ఎన్‌డీఏ వరుసగా మూడోసారి కూడా అధికారంలోకి రావడం ఖాయమని గ్రహించి.. నాపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. కుటుంబ రాజకీయాలు, బంధుప్రీతికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నాననే దూషిస్తున్నారు' అని తెలిపారు. బెంగాల్ అభివృద్ధికి కేంద్రం చిత్తశుద్ధితో పనిచేస్తోందని.. కోల్‌కతా మె ట్రో ప్రారంభోత్సవమే దీనికి నిదర్శనమని తెలిపారు.

### బాధిత మహిళలతో భేటీ

బారాసాత్ పరిధిలోని సందేశ్‌ఖాలీలో షాజహాన్, ఆయన అనుచరుల దురాగతాలకు బలైన ఐదుగురు బాధిత మహిళలతో మోదీ భేటీ అయ్యారు. వారిని దుర్గామాతలుగా అభివర్ణించారు. వారికి న్యాయం జరిగేలా చేస్తామని, రక్షణ కల్పిస్తామని హామీఇచ్చారు. కాగా.. సందేశ్‌ఖాలీ నుంచి ప్రధాని సభకు వందల సంఖ్యలో మహిళలు బస్సుల్లో తరలివచ్చారు. అయితే భద్రతా ప్రొటోకాల్ పేరుతో పోలీసులు వారిని పలుచోట్ల అడ్డుకున్నారు. దీనిపై బీజేపీ నేతలతో కలిసి బాధితులు ఆందోళనకు దిగారు. పోలీసుల ఆటంకాలతో ఆలస్యంగా సభాస్థలికి చేరుకున్నారు. ఈ కారణంగా సభ ముగిశాక పై ఐదుగురు బాధిత మహిళలతో మోదీ భేటీ అయ్యారు. ఆయన పాదాలకు వారు నమస్కరించారు. 'మా బాధలను ఓ తండ్రిలా ఆయ న ఓపిగ్గా విన్నారు. మాపై అఘాయిత్యాలకు పాల్పడినవారి పేర్లు ఆయనకు చెప్పాం. ఆందోళన చెందవద్దని.. నేరగాళ్లపై మా పోరాటాన్ని గౌరవిస్తున్నానని చెప్పారు. రాష్ట్ర యంత్రాంగంపై మాకు విశ్వాసం లేదని.. కేంద్రం త్వరగా మాకు న్యాయం చేయాలని అభ్యర్థించాం' అని ఓ మహిళ మీడియాకు తెలిపారు.

### దేశంలోనే తొలి నదీగర్భ మెట్రో

దేశంలోనే తొలి నదీగర్భ సొరంగ మెట్రోరైలు మార్గాన్ని ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. కోల్‌కతాలో హుగ్లీ నది అడుగున నిర్మించిన మెట్రో రైలు మార్గాన్ని బుధవారం ప్రారంభించిన ఆయన.. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి ఎస్ప్లనడే నుంచి హౌరా వరకు.. తిరిగి అక్కడి నుంచి ఎస్ప్లనడేకు మెట్రో రైలులో ప్రయాణించారు. సీఎం మమత ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. తూర్పు-పశ్చిమ కారిడార్‌లో భాగంగా 4.8 కిలోమీటర్ల పొడవున ఈ రైలు సొరంగ మార్గాన్ని రూ.4,960 కోట్లతో నిర్మించినట్టు అధికారులు తెలిపారు. ఈ మెట్రో కారిడార్ పనులను 2009లో ప్రారంభించారు. ఈ రైలు మార్గం మొత్తం పొడవు 16.6 కిలోమీటర్లు. అందులో సుమారు 10.8 కిలోమీటర్లు భూగర్భంలోనే ఉంటుంది. దేశంలోనే అత్యంత లోతైన మెట్రోస్టేషన్ కూడా దీనిలోనే ఉంది. భూమికి సుమారు 32 మీటర్ల అడుగున హౌరా మెట్రో స్టేషన్‌ను నిర్మించారు. తొలి 2 కిలోమీటర్ల దూరానికి రూ.5 చార్జీగా నిర్ణయించారు. గరిష్ఠ చార్జీ రూ.50. కాగా.. ఎస్ప్లనడే మెట్రో స్టేషన్ నుంచి బెంగాల్‌లోని మరికొన్ని రైల్వే ప్రాజెక్టులను, దేశంలోని వివిధ నగరాల్లోని మెట్రో ప్రాజెక్టులను కూడా ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులన్నిటి విలువ సుమారు రూ.15,400 కోట్లు..

## వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభం.. జాతికి అంకితం చేసిన సీఎం జగన్

కొద్దిసేపటి క్రితం వెలిగొండ ప్రాజెక్ట్‌ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. దశాబ్దాల కల సాకారమైనందుకు గర్వంగా ఉందన్నారు. అద్భుతమైన ప్రాజెక్ట్ పూర్తి కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తన తండ్రి వైఎస్ఆర్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును తాను పూర్తి చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఏకంగా 15.25 లక్షల మంది తాగునీటి సమస్య తీరడమనేది హర్షించదగినదిగా చెప్పుకొచ్చారు. అంతేగాక వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా ప్రకాశం, నెల్లూరు, వైఎస్ఆర్ జిల్లాల పరిధిలోని మెట్ట ప్రాంతాలకు 4.47లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని సీఎం తెలిపారు.

## పూర్తయిన మేడారం హుండీ లెక్కింపు... రూ.13.25 కోట్ల ఆదాయం

- మొదటి పేజి తరువాయి

24వ తేదీ వరకు మేడారం జాతర ఘనంగా జరిగింది. జాతర అనంతరం హుండీలను టీటీడీ కళ్యాణ మండపానికి తీసుకు వచ్చి ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కట్టుదిట్టమైన భద్రత మధ్య లెక్కించారు. నోట్లు, కాయిన్స్ కలిపి మొత్తం 13 కోట్ల 25 లక్షల 22 వేల 511 రూపాయలు వచ్చాయి. 779 గ్రాముల బంగారం, 55 కిలోల వెండి వచ్చింది. ఈ మొత్తాన్ని బ్యాంకులో జమ చేశారు.

## మేడిగడ్డ మరమ్మతులకు సిద్ధం.. NDSA రిపోర్ట్ వచ్చాకే రిపేర్లు

- మొదటి పేజి తరువాయి

అన్నారం, రాత్రి రామగుండం ,మార్చి8న సుంధిల్ల బ్యారేజి విసిట్ ఉంటుందన్నారు. NDSA కమిటీకి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం వద్ద ఉన్న అన్ని డాక్యుమెంట్స్ NDSA కమిటీకి ఇవ్వాలని కోరారు. ఎవరైనా NDSA కమిటీ కి సహకారం ఇవ్వకపోతే, డాక్యుమెంట్స్ దాచితే కటినమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బ్యారేజి డ్యామేజ్ కి కమిటీ రీజన్స్ చెప్పాలన్నారు. సమస్యకు కారణం ఎవరు అనేది అడిగామని.. వర్షాలు రాకముందే ఎలాంటి స్టెప్స్ తీసుకోవాలో చెప్పాలన్నారు. టెస్టుల కోసం ప్రపంచంలో అత్యాధునిక టెక్నాలజీ వాడాలని కమిటీకి సుచించామని చెప్పారు ఉత్తమ్. రిపేర్ చేసి మళ్ళీ అందుబాటులోకి వస్తే రాష్ట్రానికి మంచిదన్నారు. వర్షాకాలంకు ముందే అందుబాటులోకి ఇంకా మంచిదని చెప్పారు. NDSA నాగేందర్ ఆధ్వర్యంలో అయ్యర్ కమిటీ పర్యటిస్తుందన్నారు. NDSA ప్రాథమిక రిపోర్ట్ రాగానే తప్పులు ఉంటే నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకుంటామని చెప్పారు ఉత్తమ్. ఎల్ అండ్ టీ రాష్ట్రంలో అనేక వ్యాపారాలు చేస్తోంది. తాము చట్ట ప్రకారం ముందుకు వెళ్తున్నాం. నిర్మాణ సంస్థకు భాధ్యత ఉండాలి . జుడిష్యల్ ఎంక్వైరీపై త్వరలోనే ముందడుగు ఉంటుందని తెలిపారు మంత్రి ఉత్తమ్.

## కారు, ఏనుగు ఆగమాగం.. బీఆర్ఎస్ కు కోనేరు కోనప్ప రిజైన్?

- మొదటి పేజి తరువాయి

రాగా కోనప్పకు 60614 ఓట్లు లభించాయి. ఇక్కడి నంచి బీఎస్పీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 44,646 ఓట్లు సాధించారు. తన ప్రత్యర్థితో పొత్తు పెట్టుకోవడాన్ని జీర్ణించుకోలేక పోతున్న కోనప్ప కారు దిగనున్నారని సమాచారం. కోనేరు బాటలోనే మరో ఇద్దరు లీడర్లు ఇంద్రకరణ్ రెడ్డి, విఠల్ రెడ్డి బీఆర్ఎస్ ను వీడుతారని ప్రచారం జరుగుతోంది. మరో వైపు ఆర్ఎస్ ప్రవీణ్? కుమార్ బీఆర్ఎస్ తో జత కట్టడాన్ని దళిత సంఘాల నేతలు తప్పు పడుతున్నారు. బీఆర్ఎస్ నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారంటూ సాక్ష్యాలు చూపించి మరి చెండాడిన ఆర్ఎస్పీ పార్లమెంటు ఎన్నికల ముందు కేసీఆర్ తో జతకట్టడం చర్చనీయాంశంగా మారింది. ఆయన తీసుకున్న ఈ నిర్ణయంపై అభిమానులు, మేధావులు, సామాజికవేత్తలు పెదవి విరుస్తున్నారు. ఒక్క ఎంపీ సీటు కోసం బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుంటారా? అని ప్రశ్నిస్తున్నారు.మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి సైతం ట్విట్టర్ వేదికగా ఆరెస్పీ నిర్ణయంపై ఘాటుగా స్పందించారు. "గాడిద మీద ఎక్కి అయినా పర్లేదు మీరు ఎంపీ అవ్వాలసిందేనా? ( గాడిదకు క్షమాపణలు చెబుతున్నాను ). అన్యాయం పోలీస్ బాస్.. కరెక్టు కాదు మీ స్టెప్. ' అంటూ ట్వీట్ చేశారు. విశారదన్ మహరాజ్ కూడా ఈ కలయికపై ఫైర్ అయ్యారు. "చీకటి ' మిత్రులు ' వెలుగు ' లోకి వచ్చారు. అదేనండీ "ఆర్ఎస్పీ- కేసీఆర్ పొత్తు". అంటే, ఇన్నాళ్లు ఆర్ఎస్ ప్రవీణ్ కేసీఆర్‌పై చేసిన యుద్ధం ఒక పెద్ద బూటకం, నాటకం, పచ్చి బోగస్ అని తేలిపోయింది. అసలు రహస్యం బద్ధలైపోయింది. బహుజన వర్గాలకు ఒక స్పష్టత వచ్చింది.' అని ట్వీట్ చేశారు. ఇదిలా ఉండగా ఆర్ఎస్పీని చూసి బీఎస్పీలోకి వచ్చిన పలువురు నేతలు పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది.

## రాష్ట్రంలో మరో 20 ఏండ్లు అధికారం మాదే

- మొదటి పేజి తరువాయి

కారణం సోనియగాంధీనే అన్నారు కోమటిరెడ్డి . కేసీఆర్ కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో పొత్తు పెట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వాన్ని కూల్చుతామంటూ పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ఉద్దండపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పిస్తామని చెప్పారు. కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడని ధ్వజమెత్తారు మంత్రి జూపల్లి కృష్ణారావు. ఓట్లడిగే హక్కు బీఆర్ఎస్ నాయకులు కోల్పోయారన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 20 శాతం కూడా పూర్తి కాలేదన్నారు. కేసీఆర్ పాలనలో అవినీతి ఆకాశానికి, ప్రజాస్వామ్యాన్ని పాతాళానికి పడిపోయాయని విమర్శించారు. తెలంగాణలో కేసీఆర్ పాలనలో ఉద్యోగాలు, చదువులు గాలికిపోయాయని విమర్శించారు. కృష్ణాజలాలపై రాష్ట్రానికి హక్కులు ఇవ్వకుండా కేంద్రం తగవులు పెడుతోందన్నారు. పాలమూరు రంగారెడ్డి పథకానికి జాతీయ హోదా ఇవ్వని బీజేపీకి ఓట్లడిగే నైతిక హక్కు లేదన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్

**కొప్పునూరు మాజీ సర్పంచ్ జంగ బీచుపల్లి యాదవ్**



సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామానికి చెందిన మురగల కాంతమ్మ వెంకటయ్య ల ఆహ్వానం మేరకు కొప్పునూర్ గ్రామంలో వారి ఇంటి దగ్గర జరిగిన వారి కుమారుడు మురగల కృష్ణయ్య భారతి ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువువరులను అక్షింతలు వేసి ఆశీర్వాదించిన స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ జంగ బీచు పల్లి యాదవ్ అలాగే వెల్లగొండ గ్రామానికి చెందిన వెంకటస్వామి యాదవ్ గారి కూతురు యంగేజ్మెంట్ లో పాల్గొని జంగ బిచుపల్లి యాదవ్ పసుపుల రంజిత్ కుమార్ నంది రాజేశ్వర్ రెడ్డి నంది పుల్లారెడ్డి వడ్డెమాన్ బిచ్చన్న నంది నరసింహ రెడ్డి కంది మహేష్ పురం గిరిప్రసాద్ అశోక్ రవితేజా మధు తదితరులు ఆశీర్వధించడం జరిగింది ఈ కార్యక్రమంలో చిన్నం బావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ సి బాలికల వసతి గృహంలో తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్న ఎంపీటీసీ సభ్యురాలు యాస కవిత ఇంద్రారెడ్డి



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎస్ సి బాలికల వసతి గృహంలో తల్లిదండ్రుల సమావేశానికి స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు యాస కవిత ఇంద్రారెడ్డి గారు హాజరై విద్యార్థులతో మాట్లాడుతూ మంచి పౌష్టిక ఆహారం తీసుకొని బాగా చదువుకొని మీరు ఉంటున్న హాస్టల్ కి గురువులకు , కన్న తల్లిదండ్రులకు పేరు తేవాలని కోరారు . తల్లిదండ్రులు కూడా మీ పిల్లలకు దగ్గరికి అప్పుడప్పుడు వచ్చి చూసిపోవాలని కోరారు . హాస్టల్ వార్డెన్ మరియు సిబ్బంది పిల్లలను కన్న బిడ్డల లెక్క ప్రేమగా చూసుకోవాలి అని అప్పుడే మీకు మాకు మన అందరికి పేరు వస్తుంది అని అన్నారు . సమావేశం అనంతరం విద్యార్థులతో మరియు వారి తల్లిదండ్రులతో భోజనం చేశారు . మన ఇంటి భోజనం లెక్కనే అన్ని రుచిగా ఉన్నాయని సిబ్బందిని అభినందించారు . ఈ కార్యక్రమంలో వార్డెన్ , బాలికలు , తల్లిదండ్రులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## భద్రాచలం ఎమ్మెల్యే కాంగ్రెస్ లో చేరుతారు అన్న ప్రచారంతో బగ్గుమంటున్న కాంగ్రెస్ నాయకులు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 06,** భద్రాచలం. బి ఆర్ఎస్ ఎమ్మెల్యే వెంకట్రావ్ కాంగ్రెస్ లో చేరుతారన్న ప్రచారంతో వెంకట్రావు రాకను అంతర్గతంగా వ్యతిరేకిస్తున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యపై ప్రస్తుత బిఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్ర రావు చేసిన వ్యాఖ్యలను ఖండించిన భద్రాచలం కాంగ్రెస్ నాయకులు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పొదెం వీరయ్య భద్రాచలం అభివృద్ధిపై దృష్టి సారించలేదని, గత ప్రభుత్వ సేవలను వినియోగించు కోకుండా నిర్లక్ష్యం చేశారని వెంకట్రావు వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు.బి ఆర్ఎస్ ఎమ్మెల్యే వెంకట్రావ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వెంకట్రావు దిష్టిబొమ్మను దగ్ధంచేసిన భద్రాచలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. భద్రాచలం అభివృద్ధి కోసం దేనికైనా సిద్ధం అంటున్న వెంకట్రావ్ చొక్కాలు మార్చినట్టు పార్టీలను మారుస్తున్నాడు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసి,గత బి ఆర్ఎస్ ప్రభుత్వ ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఉన్న నాయకుడు పొదెం వీరయ్య.స్వలాభాల కోసం దేనికైనా సిద్ధమంటున్న వెంకట్రావ్ కు పొదెం వీరయ్యను విమర్శించే స్థాయి,అర్హత లేదని ఎద్దేవా చేసిన కాంగ్రెస్ నాయకులు.

# లక్ష్మీపురం సెంటర్ లో ఘోర రోడ్డు ప్రమాదం.

- ఆటోను ఢీ కొట్టిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు.
- ముగ్గురికి తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 06,** బూర్గంపాడు మండలంలోని లక్ష్మీపురం వద్ద బుధవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మైబాద్ నుంచి వస్తున్న ఆటోని ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఎనక నుంచి బలంగా ఢీ కొట్టడం తో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో హుటా హుటిన ఖమ్మం తరలించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ నుంచి వస్తున్న టీఎస్ 28 టి 7306 నెంబర్ గల ప్యాసింజర్ ఆటో మహబూబాద్ నుంచి వస్తున్న క్రమంలో హైదరాబాద్ నుంచి వచ్చే శ్రీకృష్ణ ట్రావెల్ చెందిన ప్రైవేట్ బస్సు ఎనక నుండి బలంగా ఢీ కొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర కాయాలు కాగా ఆటో నడుపుతున్న చిన్నూరు సతీష్ కి తలకు వెన్నుపూసకు బలమైన గాయం కావడంతో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యుల సూచన మేరకు ఖమ్మం పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చెన్నూరు సతీష్ కి తలకు బలమైన గాయం కావడంతో పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలియజేశారు. సంబంధింత సంఘటనపై బూర్గంపాడు పోలీస్టేషన్లో బాధితుడు తల్లి చెన్నూరు వెంకటరమణ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిషేధిత సిపిఐ మావోయిస్టు మిలీషియా డిప్యూటీ కమాండర్ అరెస్ట్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మార్చ్ 06,** మార్చ్ 02, 2024 ఉదయం దుమ్ముగూడెం పోలీసులు మరియు 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ సిబ్బంది దుమ్ముగూడెం మండలం పైడిగూడెం దగ్గర సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీలలో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ చతిస్గడ్ రాష్ట్రం కిష్టారం పిఎస్ పరిధి సాకిలేరు ఆర్ పి సీ కి చెందిన నిషేధిత సిపిఐ మావోయిస్టు మిలీషియా డిప్యూటీ కమాండర్ను అరెస్టు చేశారు.

అరెస్టు కాబడిన మావోయిస్టు మిలీషియా డిప్యూటీ కమాండర్ వివరాలు: కారం వెంకటేష్ ఏవెంకా, తండ్రి ఎర్ర, 27 సంవత్సరాలు, సాకిలేరు గ్రామం, కిష్టారం పిఎస్, సుక్మా జిల్లా, చతిస్గడ్ రాష్ట్రం అరెస్ట్ కాబడిన పై వ్యక్తి బాల్యం నుండే నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన బాలల సంఘంలో సభ్యుడిగా పని చేస్తూ, 2017 వ సంవత్సరంలో సాకిలేరు ఆర్ పి సి మిలీషియ సభ్యుడిగా నియమించ బడ్డాడు. 2022 వ సంవత్సరంలో మిలీషియ డిప్యూటీ కమాండర్ గా ప్రమోషన్ పొంది నాడు. మిలీషియ సభ్యుడుగా ఉన్నప్పుడు బర్మర్ తుపాకిని, డిప్యూటీ కమాండ్గా ఉన్నప్పుడు 12 బోర్ తుపాకిని కలిగి ఉండేవాడు. ఇతడు 2017లో సాకిలేరు గ్రామం వద్ద పోలీసులకి మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల ఘటనతో పాటు ఇటీవల పోటాకపాళ్ళీ, దుబ్బమరక సిఆర్పిఎఫ్ క్యాంపు లపై అటాక్ చేసిన ముఖ్యమైన ఘటనలతో పాటు పలు నేరాల్లో పాల్గొన్నాడు. అరెస్టు కాబడిన పై వ్యక్తిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం భద్రాచలం కోర్టు నందు ప్రవేశపెట్టరు.




గత కొంతకాలంగా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ ఆదివాసి ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి ఛత్తీస్గడ్ రాష్ట్రంలో అడవి ప్రాంతానికి మాత్రమే పరిమితమై, కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా కమిటీలను ఏర్పాటు చేసి బలవంతపు వసూలే లక్ష్యంగా పనిచేస్తూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడే రోడ్లను ధ్వంసం చేయడం, సెల్ఫోన్ టవర్లను కాల్చి వేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయక ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ ఆదివాసి ప్రజల అభివృద్ధికి ఆటంకంగా మారిన నిషేధిత సిపిఐ మావోయిస్టు సభ్యులపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుంది అని తెలిపారు.

అదేవిధంగా లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు గాని, మీలీషియా సభ్యులకు గానీ భద్రాచలం పోలీస్ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాము, మీరు స్వయంగా గాని లేదా కుటుంబ సభ్యుల ద్వారా గాని మీకు సమీప పోలీస్ స్టేషన్ అధికారులను గానీ లేదా జిల్లా పోలీస్ ఉన్నతాధికారులను గాని సంప్రదించగలరని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయే దళ సభ్యులకు మీలీషియా సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి భద్రాచలం పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుంది ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ కార్యక్రమంలో హాజరైన పరితోష్ పంకజ్, ఏఎస్పి భద్రాచలం, ఎం ఎస్ ప్రీతా, సెకండ్ ఇన్ కమాండెంట్, 141 బి ఎన్, సి ఆర్ పి ఎఫ్,బి అశోక్, సీఐ దుమ్ముగూడెం హాజరయ్యారు.

## పిఎసిఎస్ చైర్మన్ శంకర్ గౌడ్ అంతిమయాత్రలో పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ



**సి కె న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 06:**ఉమ్మడి చేగుంట మండల్ నార్సింగి మండల్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన పిఎసిఎస్ చైర్మన్ శంకర గౌడ్ మంగళవారం హఠాత్తుగా గుండెపోటు రావడంతో వారు మరణించడం జరిగింది. నర్సింగ్ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ విషయాన్ని దుబ్బాక నియోజకవర్గం జరిగిన శ్రీనివాస్ రెడ్డి గారికి విషయం చెప్పగా హుటాహుటిన నర్సింగ్ చేరుకొని వారి అంతిమయాత్రలో పాల్గొన్నారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నార్సింగ్ కాంగ్రెస్ మండల కమిటీ కార్యకర్తలు పాల్గొన్నారు

## మహిళ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 06,**మణుగూరు మండలంలోని గుట్ట మల్లారం లో మహిళ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళా సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మొల్లమాంబ విగ్రహానికి పూలమాల వేసిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అనంతరం కొంత మంది మహిళలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం రానున్న ముఖ్యమంత్రి భద్రాచలం అభివృద్ధి పట్ల స్పష్టమైన ప్రకటన చేయాలి.




సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 06,**రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మొట్ట మొదటిసారి భద్రాచలం వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం అభివృద్ధి పట్ల స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. బుధవారం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన పార్టీ భద్రాచలం పట్టణ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాచలం అభివృద్ధి పట్ల గత బిఆర్ఎస్ ప్రభుత్వ%శీ% తీవ్రంగా నిర్లక్ష్యానికి గురైంది అని అన్నారు. రాష్ట్ర విభజనలో, జిల్లా విభజనలో భద్రాచలం తీవ్రంగా నష్టపోయిందని ఆ నష్టాన్ని పూడ్చేందుకు గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. నిత్యం రాముని జపం చేసే కేంద్ర బిజెపి ప్రభుత్వం కూడా భద్రాచలం పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించిందని అన్నారు. నేపథ్యంలో తొలిసారి భద్రాచలం వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలలో భాగంగా భద్రాచలం కు రక్షణ కవచంగా ఉన్న కరకట్టను ఎత్తు పెంచి పొడిగించి పటిష్టపరి చేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, భద్రాచలం కు ఆనుకొని ఉన్న ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపెందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, భద్రాచలం కేంద్రంగా ఉన్న సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, భద్రాచలం ఆలయాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో భద్రాచలం కు పొంచి ఉన్న ప్రమాదంపై నిర్దిష్టంగా సర్వే చేసి ముంపు పై స్పష్టత నివ్వాలని విజ్ఞప్తి చేశారు.. అలాగే స్థానికంగా ఉన్నటువంటి అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ , ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు లేని వారికి స్థలాలు కేటాయించి నిర్మాణం ఇవ్వాలని వారు కోరారు. పట్టణ సమస్యలతో పాటు నియోజకవర్గంలోని పోడు భూముల సమస్య, త్రాగు, సాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, నాదెళ్ల. లీలవతి, పట్టణ కమిటీ సభ్యులు డి. లక్ష్మి, జీవన జ్యోతి, కున్జా శ్రీను, న్.నాగరాజు, సి. హెచ్. మాధవరావు, ఎస్ డి ఫిరోజ్ ,సీనియర్ నాయకులు ఎం. వి. యస్. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న మెచ్చా నాగేశ్వరరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),మార్చ్ 06,**అశ్వారావుపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం దమ్మపేట మండలంలో పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. ముందుగా దమ్మపేటలో అయినవల్లి నాని - సునీత దంపతుల కుమారుడి అన్నప్రాసన వేడుకలో పాల్గొని దీవించారు.అనంతరం జమేదర్ బంజర్(కారం గుంపు)లో కారం శ్రీను - విజయ దుర్గ దంపతుల కుమార్తెలు సాయిశ్రీ,శ్రీవల్లిల పుష్పాలం కరణ వేడుకలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట దారా యుగంధర్,యార్లగడ్డ శ్రీను,అబ్దుల్ జిన్నా,తాటి పోతురాజు,భూక్యా రాజు,పానుగంటి గణేష్,తదితరులు ఉన్నారు.

## ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు..

- రామా నగరానికి చెందిన ఓ నిరుపేద చదువుకుని విజయం.





**సికే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** ప్రతి విద్యార్థి తాను చదువుకున్న పాఠశాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యే స్థాయికి ఎదగాలని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి మండలం రామనగరం గ్రామానికి చెందిన కాత్రాల మధు విశ్వశాంతి విద్యాలయంలో పదవ తరగతి వరకు చదివారు . ఇటీవల నిర్వహించిన పోటీ పరీక్షలకు హాజరై ఒకేసారి ఓపెన్ క్యాటగిరిలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు .ఈనెల నాలుగో తేదీన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకునిగా నియామక పత్రం అందుకున్నాడు.

ఈ సందర్భంగా బుధవారం విశ్వశాంతి విద్యాలయంలో ఉపాధ్యాయులు శాలువా, జ్ఞాపకాలతో మధును ఘనంగా సత్కరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే కష్టం.

అలాంటిది ఓపెన్ క్యాటగిరిలో మూడు ఉద్యోగాలు సాధించటం విశేషమని ప్రిన్సిపల్ నాగేశ్వరరావు అభినందించారు.ఇటీవల జరిగిన కానిస్టేబుల్, గ్రూప్ 4, గురుకుల డిగ్రీ కాలేజ్ లెక్చరర్ పోస్టులకు సంబంధించిన పరీక్షల్లో అగ్ర శ్రేణి ఫలితాలు సాధించి ఆ పోస్టులకు అర్హత సాధించాడు. మధు గత సంవత్సరం గ్రూప్ 1 ప్రిలిమ్స్ కంప్లీట్ చేసి మెయిన్స్ ప్రిపేర్ అయాడు. ,గ్రూప్4 లో ఖమ్మం జిల్లా స్థాయిలో 25వ ర్యాంకు సాధించినట్లు తెలిపాడు. మధు తండ్రి వెంకట్రామయ్య రామనగరం గ్రామంలో రెండు ఎకరాల రైతు. పాలిటెక్నిక్ డిప్లమా అనంతరం ఓపెన్ డిగ్రీ పూర్తి చేసి ఆ తర్వాత ఉస్మానియా యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు.

# పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ భరోసా.

- హామీ మేరకు పూర్తిస్థాయిలో పథకం అమలు చేయాలి.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబ శివరావు
- 135 మంది లబ్దిదారులకు 1.35కోట్ల విలువగల చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 06,**పేదింటి ఆడపచులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం భరోసా అని, ఈ పథకానికి మరిన్ని మెరుగులు దిద్ది అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ పథకం క్రింది కొత్తగూడెం మున్సిపాలిటీ, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల్లో ఎంపికైన 135 లబ్దిదారులకు రూ.1.35కోట్ల విలువగల చెక్కులను బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ ఆడబిడ్డలకు వివాహాలు చేయలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఒకింత ఆసరాగా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం ఈ పథకానికి అర్హులైన వారికి కూడా తులం బంగారం అందించే విదంగా చెర్యలు చేపట్టాలని కోరారు. సంబంధిత అధికారులు దరఖాస్తుల లోటుపాట్లు సరిచేసి అందరికి పథకం అమలయ్యే విదంగా చొరవ తీసుకోవాలని సూచించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో 62 మంది లబ్దిదారులకు, కొత్తగూడెం మండలంలో 41 మందికి, చుంచుపల్లి మండలంలో 32 మందికి పథకం మంజూరైనట్లు తెలిపారు. ప్రతి పేద కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసికోవాలని కోరారు, చెక్కులు అందుకున్న లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఛైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపిపిలు బాదావత్ శాంతి, భూక్యా సోనా, కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎస్ కే సాబీర్ పాషా, సిబ్బంది, మున్సిపాలలిటీ, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా బిసీఎం ప్రెస్ క్లబ్

- మానవత్వం చాటుకున్న బి సీఎం ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ కమిటీ



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చి 06,**ఇంటి పెద్దదిక్కు కోల్పోయిన ఓ నిరుపేద కుటుంబానికి బీసీఎం ప్రెస్ క్లబ్ అండ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ఆసరాగా నిలిచింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి.రవి కుమార్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో భగవాన్ దాస్ కాలనీకి చెందిన బొల్లి అచ్చయ్య గత నెల 24 న చనిపోయారు. ఇంటి పెద్ద కోల్పోయి దిక్కు తోచని స్థితి లో ఉన్న కుటుంబానికి. బి సి ఎం ప్రెస్ క్లబ్ అండ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కష్టాలలో ఉన్న నిరుపేద కుటుంబాలకు బి సి ఎం ప్రెస్ క్లబ్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా బొల్లి అచ్చయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పెద్ద దిక్కును కోల్పోయిన మా కుటుంబానికి అండగా నిలిచిన ప్రెస్ క్లబ్ కమిటీ కి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి రవికుమార్ సెక్రెటరీ బి సాయి కౌశిక్, కోశాధికారి పి జీవన్ శివకుమార్, గౌరవ అధ్యక్షులు కటారి కృష్ణ, జి వెంకటేశ్వర్లు, మరియు కారకవర్గం సభ్యులు ఏ.సుధీర్, ఎం.డి.యాకోబ్ మియా, కే.రాజేష్, జి.సాంబశివ, డి.సతీష్ బాబు, జి.సాయిబాబు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి త్వరలో బుద్ధి చెప్తాం

- కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే భీరం
- కాంగ్రెస్ కు నిరసనగా కొల్లాపూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భీరం
- కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని ప్రజలు గుర్తిస్తున్నారు
- తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కావాలంటే మాజీ సీఎం కేసీఆర్ తోనే సాధ్యం
- రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారు
- కొల్లాపూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి



**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎల్ఆర్ఎస్ విషయంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ద్వంద వైఖరిని కి నిరసనగా బుధవారం కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కి వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి ,అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల హామీలలో భాగంగా ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు ఎల్ఆర్ఎస్ ని పూర్తిగా నయా పైసా ఖర్చు లేకుండా చేస్తామని బూటకపు వాగ్దానం తో ప్రజలను మభ్య పెట్టి నేడు అధికారంలోకి రాగానే సామాన్య ప్రజలను నడ్డి విరిచే విధంగా ఎల్ఆర్ఎస్ పైన సుమారు 20వేల కోట్ల రూపాయలు వసూలు చేసే విధంగా ఉండడానికి తప్పు పట్టి ఈనాడు ప్రజల పక్షాన ప్రజల తరుపు నుండి బిఆర్ఎస్ పార్టీ పోరాటానికి సిద్ధమైందనీ ఆయన అన్నారు గతంలో కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం 25 లక్షల కుటుంబాలకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలని డిమాండ్ చేస్తూ ఇచ్చిన హామీ ని నెరవేర్చాలని కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ కి వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి అలాగే కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలను రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ తరుపున మేము కచ్చితంగా ఆదుకుంటామని ఆయన అన్నారు దినదినానికి కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపం ప్రజలకు అర్థమవుతుందని రానున్న ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పని అయిపోతుందని ఆయన విమర్శిస్తూ మాట్లాడడం జరిగింది తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే మాజీ సీఎం కేసీఆర్ తోనే సాధ్యమని ఆయన అన్నారు కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# పోదేం వీరయ్య పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి.

భద్రాచలం యూత్ కాంగ్రెస్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్ ),మార్చ్ 06,**బిఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పోదేం వీరయ్య పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని భద్రాచలం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చింతిరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యదారి ప్రదీప్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దిష్టి బొమ్మ దగ్ధం.

డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పోదేం వీరయ్య మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నమని పోదెం వీరయ్య గత ప్రభుత్వంలో ఎవరిని కలవక పోవడం వలన అభివృద్ధి జరగలేదని అనడం హాస్య పదంగా ఉంది.

అసెంబ్లీ సాక్షిగా ఎన్నో సార్లు ముఖ్యమంత్రికి భద్రాచలం నియోజకవర్గ సమస్యల గురించి అభివృద్ధి గురించి అసెంబ్లీ సాక్షిగా చెప్పిన భద్రాచలం నీ పట్టించుకోని గత ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్. అప్పుడున్న ముఖ్యమంత్రి కనీసం తన క్యాబినెట్ మంత్రులకు కూడా అపాయింట్మెంట్ ఇవ్వని ముఖ్యమంత్రి అని పొదెం వీరయ్య వెళ్లి ముఖ్య మంత్రిని మంత్రుల్ని కలవలేదు అనడం కరెక్ట్ కాదని.. గత పది సంవత్సరాలు అధికారంలో ఉంది మీ టిఆర్ఎస్ ప్రభుత్వం అని నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న మీరు గాని మీ ఎంపీలు గాని ఎమ్మెల్సీలు గాని జిల్లా ఇన్చార్జి మంత్రి పువ్వాడ అజయ్ గాని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గాని భద్రాచలం కి ఏమి అభివృద్ధి చేశారు మీరు చెప్పాలి ఎందుకు చేయలేదు కూడా చెప్పాలి..

అభివృద్ధి మీరు చేయకుండా భద్రాచలం నియోజకవర్గం పట్టించు కోకుండా ఎమ్మెల్యేలు అపాయింట్మెంట్ ఇవ్వకుండా ఉన్నది అప్పటి మీ ప్రభుత్వాన్ని మళ్లీ ఇప్పుడు మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఏమి చేయలేదు ఎవరిని కలవలేదు అని అనడాన్ని వ్యతిరేకిస్తున్నామని.. అధికారం పోయిన రెండు నెలలకే అధికార దాహం కోసం పాకులాడుతూన్న మిమ్మల్ని చూస్తూ మీ టిఆర్ఎస్ కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు నవ్వుకుంటున్నారు.

భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసమే మీరు మంత్రులను ముఖ్యమంత్రిని కలిస్తే ఏ నాయకుడిని మీతో పాటు ఎందుకు తీసుకొని వెళ్లలేదు అభివృద్ధి కోసం కలవాలి అని అనుకుంటే కుటుంబంతో యవరు కలవరని..

ఊసరవెల్లి లాగా పార్టీలు మారి రోజుకు ఒక జండా కప్పుకుని తిరిగే మిమ్మల్ని చూసి మీకు ఓట్లు వేసిన ప్రజలు నవ్వుకుంటున్నారని. కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడానికి మీరు చేస్తున్న ప్రయత్నాలు జరగవని యూత్ కాంగ్రెస్ తరపున వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు.

# ఎల్ ఆర్ ఎస్ పై కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ సత్తుపల్లి లో మున్సిపల్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ శ్రేణుల నిరసన.

- కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ను ఉచితంగా చేపట్టాలని డిమాండ్ వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ కు అందజేసిన సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్, వార్డ్ కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, శ్రేణులు.



**సి కి న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పినట్టుగా ఎల్ఆర్ఎస్ను ఉచితంగా చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లిలో మున్సిపల్ కార్యాలయం వద్ద సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్, తదితర కౌన్సిలర్లు, మండల ప్రజాప్రతినిధులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టి మున్సిపల్ కమిషనర్ కు ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికలకు ముందు ఎల్ఆర్ఏస్ ఉచితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వము ఎల్ఆర్ఎస్ ను అమలు చేయుటకు నిర్ణయించినందున సంబంధిత స్థలముల యజమానులకు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తూ, తమ స్థలాలకు ది.30/03/2024 నాటికల్లా తగు రుసుము చెల్లించి, వారి స్థలాలను ఎల్ఆర్ఎస్ క్రమ బద్ధీకరించు కొనవలసినదిగా స్థల యజమానులను వత్తిడి చేస్తున్నారు. ఇట్టి చర్యలవల్ల స్థల యజమానులు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా ఎన్నికల హామీకి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపట్టడం ద్వారా ప్రజల వద్ద అక్రమంగా నిధులు సేకరించడమే అవుతుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని అమలు చేస్తూ.. స్థల యజమానులు ఎల్ ఆర్ స్కీమ్ ద్వారా తమ ఇళ్ల స్థలాలు క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశం కల్పించాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ నిరసనలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, జడ్పిటిసి కూసంపుడి రామారావు, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకమరాజు, మండల నాయకులు దొడ్డ శంకరరావు, కౌన్సిలర్లు నరుకుల్ల శ్రీనివాసరావు, దేవరపల్లి ప్రవీణ్, షేక్ ఘఫర్, మారుతి సూరిబాబు, అద్దంకి అనిల్, షేక్ చాంద్ పాషా, రఘు నాయకులు అమరవరం కృష్ణారావు, మాదారు,అబ్దుల్లా, మరికంటి శీను, కరీము, నాగు, తదితరులున్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని

- ఎమ్మెల్యే మట్టా రాగమయికి వినతి



**ఖమ్మం/తల్లాడ మార్చి 6 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ )**పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ కి పంచాయతీ సిబ్బంది కార్మికులు వినతిపత్రం అందించారు. బుధవారం తల్లాడకు వచ్చిన సందర్భంగా ఆమెను కలిసి వినతిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానం కాకుండా నెలవారి వేతనాలు మంజూరు చేయాలని వినతులో పేర్కొన్నారు. అదేవిధంగా పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. బిల్ కలెక్టర్లను పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని, సమ్మె చేసిన కాలంలో వేతనాలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది సంఘసాని శ్రీహరి, వేలాద్రి, చాంద్ పాషా, బాబురావు, శంకర్, బాలరాజు, మల్లిక, విజయ, ధనమ్మ, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఐ.ఎన్.టి.యు.సి నూతన కార్యవర్గం నియామకం.

- యెర్ర భట్టి విక్రమార్క, తీగల క్రాంతి కుమార్ , జాయింట్ సెక్రటరీగా నాగ ప్రకాష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీగాకోటేశ్వరరావు నియామకం.





**సికే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**ఐ.ఎన్.టి.యు.సి (సింగరేణి కాలరీస్) కొత్తగూడెం ఏరియా నూతన కార్యవర్గాన్ని నియమిస్తూ ఆ సంఘం జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.సత్తుపల్లి జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ హెడ్ ఓవర్ మెన్ గా పనిచేస్తున్న ఎర్రబట్టి విక్రమార్కతో పాటుగా ఈ.పి ఆపరేటర్ గా చేస్తున్న తీగల క్రాంతి కుమార్ , జాయింట్ సెక్రెటరీ గా హెడ్ ఓవర్ మెన్ గా పనిచేస్తున్న యర్రా భాస్కర నాగ ప్రకాష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కోటేశ్వరరావు లను నియమిస్తూ ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి , సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ , జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు ఎండి రజాక్ లు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సత్తుపల్లి సింగరేణి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జె.వి.ఆర్ సి.హెచ్.పి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ నూతనంగా నియమించిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన నాయకులు మాట్లాడుతూ తమపై ఉంచిన బాధ్యతను విస్మరించకుండా ఎల్లప్పుడు కార్మికులకు అందుబాటులో ఉండి కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తామని తెలియజేశారు.

# ఎండాకాలం దృష్ట్యా నీటి యాడ్డది రాకుండా చూడాలి

- మండల సమావేశంలో ఎంపీపీ గూడేపు శ్రీను

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 06:** బుధవారం ఉదయం 11.00 గంటలకు మండల ప్రజా పరిషత్తు కార్యాలయం హుజూర్ నగర్ నందు ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించటం జరిగింది.ఇట్టి సమావేశములో రాబోవు వేసవిని దృష్టి లో ఉంచుకొని నీటి ఎద్దటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించినారు.అంతేకాక ఉపాధి హామీ పని దినములు అర్హులైన ప్రతి ఒక్కరికి కల్పించాలని తెలిపినారు. అన్ని శాఖలపై సంబందిత శాఖ అధికారులతో ప్రగతి పై చర్చించినారు. ఇట్టి సమావేశం లో జడ్.పి.టి.సి. కొప్పుల సైది రెడ్డి, వైస్ యం.పి.పి. సింగతల సైదమ్మ యం.పి.టి.సిలు ,ముడెం గోపి రెడ్డి ,వల్లభనేని విజయ లక్ష్మి ,రణపంగు కాశమ్మ,మచ్చ వెంకటేశ్వర్లు చీకూరి రాజారావ్ యం.పి.డి. ఓ .పి.లావణ్య వివిధ శాఖల అధికారులు ,గ్రామ ప్రత్యేక అధికారులు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# డాక్టర్ తెల్లం వెంకటరావు దిష్టిబొమ్మ తగలబెట్టడం సిగ్గుమాలిన చర్య.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 06,**స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్ల%శీ% వెంకటరావు దిష్టి బొమ్మను తగలబెట్టిన కాంగ్రెస్ నాయకుల చర్యలను ఖండించిన మండల నాయకులు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మండల కమిటీ సమావేశంలో మండల అధ్యక్షులు, కార్యదర్శి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వాళ్లు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్ల%శీ% వెంకటరావు దిష్టిబొమ్మ తగలబెట్టడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు.

భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల%శీ% వెంకటరావు కట్టుబడి ఉన్నారు. ఇది నచ్చని కాంగ్రెస్, టిడిపి నాయకులు మా ఎమ్మెల్యే మీద అవాకులు చావాకులు పేలడం అనేది మేం ఖండిస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు అర్థరహితంగా ఉన్నాయి. భద్రాచలం అభివృద్ధి నిధుల కొరకు ముఖ్యమంత్రిని కలిస్తే ,కాంగ్రెస్ పార్టీ నాయకులకు వచ్చిన ఇబ్బంది ఏమిటి...? పొదెం వీరయ్య ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉండి, భద్రాచలం నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో లేనందువలన ప్రజలు తిరస్కరించి డాక్టర్ తెల్లం వెంకటరావుని గెలిపించుకున్నారు.

దాంట్లో భాగంగానే డాక్టర్ తెల్ల%శీ% వెంకట్రావు భద్రాచలం అభివృద్ధి కొరకై ముఖ్యమంత్రిని స్థానిక మంత్రులను కలిసి భద్రాచలానికి నిధులు తీసుకురావడానికి చేసిన ప్రయత్నమే తప్పు, వాళ్ళు ఊహించిన రీతిగా ఏమీ లేదు...

గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టుగా ఉంది కాంగ్రెస్ ,టిడిపి నాయకుల చర్యలు తప్పు, ఏమీ లేదు... వెంకట్రావుదిష్టిబొమ్మ తగల బెట్టడం అనేది వాళ్ళు ఇంగిత జ్ఞానానికి వదిలిపెడుతున్నాం కాబట్టి ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతంగా కాకుండా ఉండాలని హెచ్చరిస్తున్నాం...

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అరికెళ్ల తిరుపతిరావు ప్రధాన కార్యదర్శి కొండిశెట్టి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, జాయింట్ సెక్రెటర బొంబోతుల రాజీవ్, పార్టీ మండల నాయకులు అంకుజు సునీల్, పెద్దినేని శ్రీనివాస్ , కోలా రాజు యూత్ మండల అధ్యక్షులు గాడి విజయ్ సెక్రటరీ ఆకుల వెంకట్ జాయింట్ సెక్రెటరీ పులగిరి నాగేందర్ చర్ల అధికార ప్రతినిధి కోటేరు శ్రీనివాస్ రెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు...

## నూతన ఎంపీపీ కి శుభాకాంక్షలు తెలిపిన కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే భీరం

● కొల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:**కొల్లాపూర్ పట్టణ మరియు మండల కేంద్రంలోని నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ ఎంపీపీ రజిత భాస్కర్ గౌడ్ నీ బుధవారం బీఆర్ఎస్ కార్యాలయంలో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది అలాగే రానున్న రోజుల్లో కూడా ప్రజలకు నిత్యం సేవలందిస్తూ ప్రజల మధ్య ఉండాలని ఆయన వారికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది అలాగే గత ప్రభుత్వంలో ప్రజలకు చేసిన సేవలను ప్రజలకు గుర్తు చేస్తూ గత ప్రభుత్వం యొక్క గొప్పతనాన్ని ప్రతి ఒక్కరికి తెలియపరచాలని ఆయన అక్కడికి వచ్చిన ప్రతి కార్యకర్తకు ప్రజాప్రతినిధులకు యువకులకు పెద్దలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

● కొల్లాపూర్ పీయు పీజి సెంటర్ ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పోలోనియస్



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక పీయూ పిజి సెంటర్ పాలమూరు యూనివర్సిటీ కళాశాల కొల్లాపూర్ లో బుధవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మార్క్ పోలోనియస్ మాట్లాడుతూ ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు ప్రతి ఒక్క విద్యార్థి తమ తమ గ్రామాలలో పెద్దలకు యువతకు అందరికీ ఓటు హక్కు విలువ తెలియజేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా ప్రజలు కోరుకున్న విధంగా పాలన అనేది జరుగుతుందని అన్నారు ప్రజలే నాయకులు ఎన్నుకుంటారు కాబట్టి మంచి అర్హతలు మంచి విలువలు తెలిసిన నాయకుడిని ఓటు హక్కు ద్వారా ఎన్నుకుంటే భవిష్యత్తులో ఓటర్లకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి సంతోష్ కుమార్, డాక్టర్ అర్జున్ కుమార్, బోధన మరియు బోధ నేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో నారీశక్తి వందన అభియాన్ కార్యక్రమం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),**భద్రాచలం భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నారీశక్తి వందన అభియాన్. కార్యక్రమం స్థానిక అన్నపూర్ణ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు . ఎల్ఈడి స్క్రీన్ ద్వారా భారత ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు పట్టణములోని 300 మంది మహిళలు హాజరైనారు. ప్రధాని మోడీ భారతదేశం లోనే మహిళలను ఉద్దేశించి ప్రసంగించినారు. మహిళలకు బేటి బచావో బేటి పడావో. సుకన్య సమృద్ధి పథకం అనేక పథకాల గురించి వివరించడం జరిగినది. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మారావ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు అవ్వుల సుబ్బారావు,
మండల అధ్యక్షుడు మునిశెట్టి రామ్మోహన్రావు. మహిళా మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మొక్కెర కోటేశ్వరి, సమీరా, విమల, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న. ముత్యాల శ్రీనివాస్. ఉపాధ్యక్షులు గడ్డం శ్రీహరి సుదర్శన్. అల్లాడి వెంకట సుబ్బారావు. యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మునిశెట్టి నిఖిల్. యు మోర్చా మండల అధ్యక్షులు అన్న హరీష్. మండల కార్యదర్శి కనసాని శ్రీనివాస్. మండల సోషల్ మీడియా కన్వీనర్ ఏ రాంబాబు. కుంజా సంతోష్. అన్నం సాయి లక్ష్మణ్. ఓ సాయి. వనమా వెంకన్న. తదితరులు పాల్గొన్నారు

# మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం వర్ధిల్లాలి.





● రాజ్యాంగ హక్కుల్ని మహిళల హక్కుల్ని కాలరాస్తున్న బీజేపీ,దాని మిత్రపక్షాలకు వ్యతిరేకంగా పోరాడుదాం!
● మణుగూరులో జరిగిన పి ఓ డబ్ల్యు సదస్సులో నేతల పిలుపు!!

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 06,**ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు ) జాతీయ కమిటి పిలుపులో భాగంగా మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం మణుగురు పట్టణ కేంద్రంలో మహిళల సదస్సున జరిగింది. ఈ సదస్సుకు భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు కొడేం రాధ అధ్యక్షత వహించారు ఈ సదస్సు లో పి ఓ డబ్ల్యు భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు పెద్ధగొని ఆదిలక్ష్మి, డివిజన్ కార్యదర్శి సున్నం భులక్ష్మి పాల్గొని మాట్లాడారు దేశం లో ఫాసిస్ట్ నిర్బంధ పాలన కొనసాగుతోందని మహిళ రిజర్వేషన్ పేరుతో 2024 ఎన్నికలలో మహిళ ఓట్లను తన్నుకొని పోవడానికి కేంద్రంలోని మతోన్మాద బీజేపీ ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని, దేశం లో మహిళ భద్రతను, మహిళ చట్టలను పక్కన పెట్టి మహిళలను వంటింటి కుందేలు లా మార్చడానికి చెదలు పట్టిన కాలం చెల్లిన మనుధర్మ సిద్ధాంతాన్ని రాజ్యాంగ బద్ధం చెయ్యడానికి కేంద్రం బీజేపీ ప్రభుత్వం ఒక కుట్రపూరిత అలోచ చేస్తోందని వారు ఆరోపించారు, అదే విధంగా భద్రాచలం, పినపాక నియోజకవర్గాలలో ఇండ్లు లేని మహిళలు ఎందరో ఉన్నారని, వారిలో కొంతమంది ప్రగతిశీల మహిళ సంఘం (పి ఓ డబ్ల్యు )ఆధ్వర్యం లో బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ పంచాయితీ పరిధిలో సీతారామ కాలువ పక్కన గడ్డిగుడిసెలు వేసుకుని ఆ గ్రామానికి చింతా లక్ష్మి నగర్ అని నామకరణం చేసుకుని కటిక చీకటిలో సైతం కనీస నీటి వసతి కానీ మౌలిక సదుపాయాలు కానీ లేని పరిస్థితుల్లో రెండు సంత్సరకాలంగా జీవిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం గానీ నాటి రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు, అనేక మార్లు ఈ చింతా లక్ష్మి నగర్ వాసులకు త్రాగునీటి వసతి విద్యుత్ సౌకర్యం తక్షణామే కావాలని స్థానిక ఎమ్మెల్యే, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ వారు కనీసం స్పందన లేదనీ వారు వాపోయారు, నూతనంగా తెలంగాణ రాష్ట్రం లో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల లో ఒకటైన గృహా లక్ష్మి పథకం క్రింద ఇండ్లు లేని మహిళలకు స్థానిక భద్రచలం, పినపాక నియోజకవర్గ పరిధిలో కృష్ణ సాగర్ పంచాయితీ పరిధిలో రాంపురం లోని సర్వే నంబర్ 4/12 లో గల ప్రభుత్వా స్థలం లో టౌన్ షిప్ ఏర్పాటు చెయ్యాలని వారు ప్రభుత్వాన్ని కోరారు,టౌన్ షిప్ వల్ల రెండు నియోజకవర్గాలలో ఉన్న మహిళలకు ఇంటి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇండ్లు కూడా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు,భద్రాచలం పుణ్యక్షేత్రం దగ్గరలో ఉన్నందున ప్రభుత్వం ఈ టౌన్ షిప్ ఏర్పాటు చేస్తే ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంటుంది రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ టౌన్ షిప్ ఏర్పాటు చెయ్యాలని వారు ఈ సందర్భం ప్రభుత్వాన్ని మనవి చేశారు, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 9నా దుమ్ముగూడెం, 10నా అశ్వపురం, 11నా బూర్గంపాడు మండల స్థాయి సదస్సులతో పాటు 15నా భద్రాచలం డివిజన్ లో జరిగే డివిజన్ స్థాయి సదస్సుకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కూడా వారు కోరారు.ఈ కార్యక్రమం లో సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బానోత్ ఊక్ల నాయక్, అరుణోదయ జిల్లా నాయకులు జక్కం కొండలరావు పి ఓ పి ఓ డబ్ల్యు డివిజన్ ఉపాధ్యక్షురాలు కురసం సుజాత, రాపర్తి లక్ష్మి, బండ్ల కమల, సహాయ కార్యదర్శులు బుర్ర సంధ్య కనతాల ధనలక్ష్మి, నాయకులు పర్సిక వెంకట రమణ, సొడే అచ్చెమ్మ, గలిగి నర్సమ్మ, తెల్లం బతుకమ్మ, బిళ్ళ చంద్రకళ, మోతుకురి అంజలి, కణితి వెంకటమ్మ తదితరుల పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న దుబ్బాక .చెరుకు .శ్రీనివాస్ రెడ్డి



**సి.కె న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 06 :**చేగుంట మండల్ వడియరం గ్రామంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్న గారి ఆదేశాల మేరకు 25 లక్షల సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్, వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీల విషయంలో ఇప్పటికే నాలుగు అమలు చేయడం జరిగింది మరొక పథకం ఇందిరమ్మ ఇళ్ల పథకం ఈనెల 11వ తేదీన ప్రారంభం కానుంది .తెలంగాణ అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్ని చెప్పారు మరియు వడియారం గ్రామానికి నిధులు కావాలని అడిగిన వెంటనే స్పందించి 25 లక్షల రూపాయలు సిసి రోడ్ల కోసం నిధులు ఇవ్వడం జరిగింది అందుకుగాను దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారికి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ విజాయపల్ రెడ్డి, చేగుంట మండల యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ గ్రామ నాయకులు గనబోయిన పాండు ,సాయికుమార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## టి యు ఎఫ్. నియోజకవర్గ అధ్యక్షులుగా.- జోగు అంజయ్య




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చ 6.**భువనగిరి నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడిగా జోగు అంజయ్య ను రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం. అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ నియామక పత్రం బుధవారం అందజేశారు ఈ సందర్భంగా జోగు అంజయ్య మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన పెద్దలు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ. శ్రీనివాస్ . ఉమ్మడి.జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు. కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం పనిచేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ బలవంత రెడ్డి ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి శ్రీనివాస్ రాజు వలిగొండ టి యు ఎఫ్.. మహిళా అధ్యక్షురాలు గంధ మల్ల.మల్లమ్మ..ప్రధాన కార్యదర్శి . బొడిగె సుదర్శన్ మంటి లింగయ్య మంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్వర్ణగిరి పర్వతం పైన శ్రీమన్నారాయణ విగ్రహ ప్రతిష్టాపన.



**సి కె న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రతిష్టాత్మకమైన పుణ్యక్షేత్రం స్వర్ణగిరి పర్వతం పైన కుంభాభిషేకం వేదమంత్రాల పండితులతో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీమన్నారాయణ విగ్రహ ప్రతిష్టాపన కుంభమేళంతో ప్రతిష్టాపించినారు .

గుడి వ్యవస్థాపకులు.

నిర్మాణదాత మనేపెల్లి రామారావు కుటుంబ సభ్యులకు గుడికి వచ్చిన భక్తులు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ మంత్రులు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి. బోనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. మాజీ మంత్రివర్యులు వేణుగోపాల చారి. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి. భక్తులు చికోటి శశికళ అశోక్ కుమార్. సుజాత మురళీధర్. మూర్తి కుటుంబ సభ్యులు. మరియు ఎన్ సిక్స్ ఛానల్ రిపోర్టర్ జి బాలరాజు. జేపీ 9 ఛానల్ రిపోర్టర్ డి కృష్ణస్వామి పాల్గొన్నారు.

## తెలంగాణ మహిళా మూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు



**సీకే న్యూస్ ప్రతినిధి: రాజ్ కుమార్:** ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఈటెల జమున పాల్గొన్నారు
అంతర్జాతీయ మహిళా దినోత్సవం తెలంగాణ రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాగర్ రింగ్ రోడ్ అలేఖ్య టవర్ ఎదురుగా పెండి పుల్లారెడ్డి గార్డెన్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఈటల జమున రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అదేవిధంగా తెలంగాణ రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నూకల పద్మా రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటామని భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన మహిళా బిల్లును పార్లమెంట్లో పెట్టినందుకు మహిలమూర్తులందరూ ఆనంద వ్యక్తం చేశారు అదే విధంగా వివిధ సంస్కృతి కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ త్రివేణి రెడ్డి, జనరల్ సెక్రెటరీ గీతారెడ్డి, ట్రెజరీ కవితా రెడ్డి, సెక్రటరీ శోభా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మహిళా కాటికాపరికి శాలువా కప్పి సత్కరించడం మహిళలు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 06,**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా. భద్రాచలం స్మశాన వాటికలో మహిళా కాటికాపరి కి డి హెచ్ ఈ డబ్ల్యూ మహిళా సాధికారత కేంద్రం వారు శాలువా కప్పి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ సంతోష రూపా మాట్లాడుతూ ఈ కాటి కాపరి అరుణ వారి యొక్క జీవన శైలి ఎంతో మందికి ఆదర్శ ప్రాయం అని కొనియాడారు. 2017లో అనారోగ్య కారణాల వల్ల తన భర్త చనిపోయిన తాను అధైర్య పడకుండా ఈ వృత్తిలో తానే కొనసాగుతూ ఎన్నో అనాధ శవాలకు అంత్యక్రియలు చేసి కోవిడి లాంటి విపత్తులో కూడా ఎక్కడా భయపడకుండా అన్ని తానే చేసి. దాదాపు 30 మూగ జీవాలను సాదుకుంటూ. ఎంతోమందికి మహిళలకు ఆదర్శంగా నిలబడ్డరూ.. అరుణకి సన్మానం చేయడం మాకు చాలా ఆనందం కలిగింది అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం స్టాప్ స్వాతి . మరియు తదితరులు పాల్గొన్నారు

## నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో వి శ్రీనివాసులుకు శాలువాతో సత్కారం

ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వస్కుల రామయ్య




**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 06:** హుజూర్ నగర్ ఆర్డీవో గా నూతన బాధ్యతలు స్వీకరించిన కె శ్రీనివాస్ ను మఠంపల్లి అంబేడ్కర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వస్కుల రామయ్య ఆధ్వర్యంలో వారిని
మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పాండు నాయక్ అధికార ప్రతినిధి రవీందర్ నాయక్ గుండ్లపల్లి మాజీ సర్పంచ్ సుదర్శన్ పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో నారీ శక్తివందన్ కార్యక్రమం.



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు స్థానిక లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ నందు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బాస్కర్ని వీరం రాజు ఆధ్వర్యంలో జరిగిన నారీ శక్తి వందన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా , బీజేపీ జిల్లా కార్యద్శి నాయుడు రాఘవ రావు హాజరయ్యారు.
ప్రధాని నరేంద్ర మోడీ నారీశక్తి వందన కార్యక్రమంలో భాగంగా పచ్చిన బెంగాల్ నుండి దేశవ్యాప్తంగా ఉన్నటువంటి మహిళ సోదరీమణులను ఉద్దేశించి వర్చువల్ గా ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవ రావు మహిళా మోర్చా నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని వర్చువల్ గా వీక్షించారు. ప్రధాని నరేంద్ర మోడీ పదేళ్ల పాలనలో మహిళల కొరకు అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, చట్టసభల్లో మహిళ రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ కే దక్కుతుందని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి మెజారిటీ సీట్లు గెలిచి మళ్ళీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, బిజెపి వేంసూర్ మండలఅధ్యక్షులు పర్స రాంబాబు,కౌన్సిల్ సభ్యులు మట్ట ప్రసాద్, పాలా నాగ సురేంద్ర రెడ్డి ,సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు ఆచంట నాగస్వామి, కార్తిక్,అశోక్, మేరుగు శేషగిరి,మండల మైనార్టీ అధ్యక్షులు సుభని, మన్నేని నర్సింహ మూర్తి , సాలీ కృష్ణ స్వామి,మాధవి,పూజిత,శైలజ,రోజా రాణీ, జిల్లా నాయకులు, మహిళా మోర్చా , పలువురు మహిళా నాయకులు మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ అంటే అభివృద్ధి-అభివృద్ధి అంటే కాంగ్రెస్.

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .
- సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాయమయి.



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామం లో 21 లక్షలతో పూర్తి ఐనా సీ.సీ రోడ్లు ను కాంగ్రెస్ నాయకులు కరీముల్లా ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించినారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో గెలిచిన 80 రోజుల్లోనే సత్తుపల్లి నియోజకవర్గం లో ఎన్నో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చెయ్యటం జరుగుతుంది అని మీ అందరి సహకారం తో గ్రామాల్లో, పట్టణాల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చెప్పటం జరుగుతుంది అని తెలియజేసినరు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## తాళ్ళపెంట గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన సండ్ర వెంకటవీరయ్య .



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** పెనుబల్లి మండలం తాళ్ళపెంట గ్రామానికి చెందిన సీఆర్పీఎఫ్ సైనికుడు కొత్తపల్లి రవి ఇటీవల అనారోగ్యపాలవగా సండ్ర వెంకటవీరయ్య రవిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన గొల్లమందల సులోచన కి ఇటీవల హాస్పిటల్ లో వైద్యం చేయించుకోగా వారిని పరామర్శించారు. మాజీ సర్పంచ్ సురపరెడ్డి కిరణ్ రెడ్డి తండ్రి నరసింహా రెడ్డి కి ప్రమాదవస్థను కాలికి గాయం అవ్వగా వారిని పరామర్శించారు. మారకాల నరోత్తమ భార్యకి నిర్మల ఇటీవల అనారోగ్యపాలవగా వారిని సండ్ర వెంకటవీరయ్య పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. వీరితోపాటు మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, గ్రామకమిటీ అధ్యక్షులు కాక సీతారాములు, మాజీ సర్పంచ్ బండి రాఘవులు, జోనల్ అధ్యక్షుయ్లు గువ్వల వెంకటరెడ్డి, సురపురెడ్డి పెద్ద అప్పారెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు గద్దలా సత్యం, అద్దంకి నాగరాజు, రంగారావు, తదితరులున్నారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి...



- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 06:** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు.బుధవారం నాడు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు- 2024 ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహించబడే బ్రహ్మోత్సవాలలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామీణ నీటి పారుదల శాఖ మంచి నీటి సరఫరా పెంచాలని,ప్రత్యేకంగా 17, 18, 19వ తేదీలలో ఎక్కువ సంఖ్యలో నీటి సరఫరా మరింత మెరుగుపరచాలని, భక్తులు తాగునీటికి ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.పుణ్యక్షేత్రంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేకంగా గ్రామపంచాయతీ, మున్సిపాలిటీల నుండి అదనపు సిబ్బందిని నియమించుకొని పారిశుధ్య చర్యలు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.బ్రహ్మోత్సవాల రోజులలో బస్సుల సంఖ్య పెంచాలని,అన్ని మండల కేంద్రాల నుండి బస్సులు నడపాలని,సమయపాలన పాటించాలని,ముఖ్యంగా స్వామివారి కళ్యాణం జరిగే 18 వ తేదీ రాత్రి 8:45 గంటలకు కళ్యాణం పూర్తయిన తర్వాత తిరిగి వెళ్లేందుకు అధిక సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేసుకోవాలని,ఉప్పల్, చెంగిచెర్ల డిపోల సహకారంతో అదనపు బస్సులను ఏర్పాటు చేసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజరును ఆదేశించారు.అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా యాదగిరిగుట్ట పట్టణంలో,గుట్ట పైన అగ్నిమాపక ఫైర్ సర్వీసులతో సిబ్బంది సదాసిద్ధంగా ఉండాలని తెలిపారు.104, 108 అంబులెన్స్ సర్వీసులను అందుబాటులో ఉంచాలని, గుట్ట పైన కింద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అత్యవసర మందులను సిద్ధం చేసుకోవాలని,24%ఇ%7 వైద్య సిబ్బంది విధులు నిర్వహించాలని,హృద్యోగ నిపుణులు, వారి బ్లడ్ గ్రూపుకు సరిపడు బ్లడ్ బాటిల్స్ అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. ప్రముఖుల రాక సందర్భంగా ప్రోటోకాల్ ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని,అధిక సంఖ్యలో భక్తులు వివిధ వాహనముల ద్వారా వస్తున్నందున,అన్ని వాహనములను గుట్ట పైకి అనుమతించకుండా, బస్సుల సదుపాయం సద్వినియోగం చేసుకోవాలని, గుట్ట ఘాట్ రోడ్ మీద షాప్ లకు అనుమతి ఇవ్వకుండా తగు చర్యలు తీసుకోవాలని భువనగిరి ఆర్డీవోకు సూచించారు. ఆర్.అండ్.బి. అధికారులు రోడ్ల పైన ఉన్న గుంతలను పూడ్చాలని,అవసరమైన మరమ్మతులను చేపట్టాలని ఆదేశించారు. గుట్టపైకి అనుమతించే ఆటోల సామర్థ్యాన్ని మించి భక్తులను ఆటోలలో ఎక్కించుకోకుండా ఆటోలు నడిపేవారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా రవాణా అధికారికి సూచించారు. బ్రహ్మోత్సవములు జరుగే రోజులలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధముగా చూడాలని,ఒకవేళ ఏదైనా అంతరాయము ఏర్పడినచో మొబైల్ ట్రాన్స్ ఫార్మర్స్ మరియు జెనరేటర్ అందుబాటులో ఉంచుకోవలసిందిగా విద్యుత్ శాఖకు సూచించారు.ప్రముఖుల పర్యటనలు ఉంటున్నందున కొన్ని కాటేజ్ లను ముందే రిజర్వు ఉంచుకోవాలని,అలాగే భక్తుల దర్శనాలకు సంబంధించి వివిధ స్థాయిలలో, చోట్లలో వాలంటీర్లను అధికంగా నియమించుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని,కంట్రోల్ రూమ్ ఏర్పాటుతో భక్తులకు సూచనలు, జాగ్రత్తలు చెప్పాలని ఆలయ కానీ నిర్వహణ అధికారికి సూచించారు. బ్రహ్మోత్సవాల సందర్భముగా యాదగిరిగుట్ట, పరిసర గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,రాష్ట్ర ముఖ్యమంత్రి,ఇతర మంత్రులు,అధికారులు,విఐపి లు భారీ ఎత్తున హాజరయ్యే అవకాశము ఉన్నందున భారీ భద్రత చర్యలు, పార్కింగ్ ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని డిప్యూటీ పోలీస్ కమీషనర్ ను కోరారు.డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ..బ్రహ్మోత్సవాలలో బందోబస్తు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, ప్రముఖుల సెక్యూరిటీ తదితర ఏర్పాట్లు పటిష్టంగా నిర్వహించడం జరుగుతుందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్త చర్యలు పోలీసు శాఖ తీసుకుంటుందని తెలిపారు.కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ అమరేందర్,యాదాద్రి ఆలయ ఈవో రామకృష్ణారావు, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రమేష్ కుమార్,మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి,తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, వాటర్ గ్రిడ్ ఇంజనీర్ అరుణ రాథోడ్, విద్యుత్,రోడ్లు భవనాలు, రవాణా, ట్రాఫిక్, పోలీసు అధికారులు, సూపరింటెండెంట్ కే.పార్థసింహారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు లో ఘనంగా మహిళ సాధికారిత శక్తి వందనం అభినయ్ కార్యక్రమం...

ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా మహిళా అధ్యక్షులు మాధురి చంద్ర...





**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 06:** ఆలేరు పట్టణ కేంద్రంలో కమలమ్మ జనార్ధన్ ఫంక్షన్ హాల్ లో మహిళ సాధికారిత శక్తి వందనం అభినయ్ కార్యక్రమం బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు.బిజెపి మహిళా మోర్చా,బిజెపి జిల్లా మహిళా అధ్యక్షులు మాధురి చంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శక్తి వందనం అభినయ్ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ..అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు.ఉచిత గ్యాస్ సిలిండర్,జనధన్ అకౌంట్,స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్లు,ముద్ర లోన్స్,సుకన్య సమృద్ధి యోజన, పోషణ్ మహాన్,ఇలా అనేక సంక్షేమ పథకాలు మహిళల అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కొనియాడారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ గుర్తు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, మహిళా జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన, లక్ష్మి,అనిత రెడ్డి,మౌనిక,అర్చన,చిత్రలేఖ,శైలజ,కనకమ్మ,ప్రేమలత, బుడిగెలతా,తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా కేంద్రంలో స్వర్ణగిరి కొండపై శ్రీమన్నారాయణ విగ్రహ ప్రతిష్టాపన.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చు 6.** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్వర్ణగిరి పర్వతం పైన శ్రీమన్నారాయణ విగ్రహ ప్రతిష్టాపన.
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రతిష్టాత్మకమైన పుణ్యక్షేత్రం స్వర్ణగిరి పర్వతం పైన కుంభాభిషేకం వేదమంత్రాల పండితులతో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీమన్నారాయణ విగ్రహ ప్రతిష్టాపన కుంభమేళంతో ప్రతిష్టాపించినారు . గుడి వ్యవస్థాపకులు.
నిర్మాణదాత మనేపెల్లి రామారావు కుటుంబ సభ్యులకు గుడికి వచ్చిన భక్తులు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ మంత్రులు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి. బోనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. మాజీ మంత్రివర్యులు వేణుగోపాల చారి. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి. భక్తులు చికోటి శశికళ అశోక్ కుమార్. సుజాత మురళీధర్. మూర్తి కుటుంబ సభ్యులు. మరియు ఎన్ సిక్స్ ఛానల్ రిపోర్టర్ జి బాలరాజు.
జేపీ 9 ఛానల్ రిపోర్టర్ డి కృష్ణస్వామి పాల్గొన్నారు.

## కార్యకర్తలను ఆదుకోవడంలో "భీరం హర్షవర్ధన్ రెడ్డి"కి సాటి లేరు

కొల్లాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి



**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:** కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని బుధవారం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్ష వర్ధన్ రెడ్డి స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన కార్యకర్తలను కలవడం జరిగింది అనంతరం మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన కార్యకర్తలను కాపాడుకోవడంలో భారత రాష్ట్ర సమితి మిగతా రాజకీయ పక్షాలకు ఆదర్శంగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలిపారు పాన్ గల్ మండలం బుసి రెడ్డి పల్లీ గ్రామానికి చెందిన నాగయ్య శంకరయ్య కి బీఆర్ఎస్ పార్టీ పక్షాన మాజీ ఎమ్మెల్యే రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్ ను బుధవారం అంద జేశారు కోడేరు మండలం తీగల పల్లి గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ ,మంతయ్య కి టిఆర్ఎస్ పార్టీ పక్షాన మాజీ ఎమ్మెల్యే రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కును ను అందజేశారు బిఆర్ఎస్ పార్టీలో క్రియా శిలకంగా పని చెయ్యడంతో పాటు సాధారణ సభ్యత్వం తీసుకున్న వారికి ఇన్సూరెన్స్ పథకం మొదట ప్రారంభించిన పార్టీ కూడ బిఆర్ఎస్ పార్టీయే అని ఆయన తెలిపారు అన్నారు క్రియాశిల రాజకీయలలో ఉంటూ ప్రమాదవశాత్తూ జరుగకూడనిది జరిగినప్పుడు ఆ కుటుంబం వీధిన పడకూడదన్న సంకల్పం తో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ లో చేరిన వారందరికీ ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కలుగ చేసారని మాజీ ఎమ్మెల్యే తెలిపారు భవిష్యత్ ను ఆలోచించే సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్స్ సదుపాయం ప్రవేశ పెట్టిన బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కు మాజీ ఎమ్మెల్యే ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు రానున్న రోజుల్లో కార్యకర్తలను ఆదుకొని మంచి భవిష్యత్తు ఉండేలా చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ప్రజాప్రతినిధులు ,నాయకులు ,గ్రామప్రజలు ,అభిమానులు ,తదితరులు ,ఉన్నారు

## తిరుమల సూపర్ మార్కెట్ ఘనంగా ప్రారంభోత్సవం



**సి కె న్యూస్ ప్రతినిధి:** రాజ్ కుమార్
తుర్కయంజాల్ మున్సిపాలిటీలో తిరుమల లిసూపర్ మార్కెట్ ( బ్రాహ్మణపల్లి రోడ్ ) ప్రారంభవోత్సవానికిలి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి పాల్గొన్న కౌన్సిలర్ మరియు తెలంగాణ పిసిసి సభ్యులు లిశ్రీ కాకుమాను సునీల్లియాజమాన్యం వారు మహేష్ మాట్లాడుతూ ఒకసారి మా సూపర్ మార్కెట్లో షాపింగ్ చేయండి ప్రజలకు అందుబాటు ధరలు ఉంటుందని యజమాన్యం వారు కోరారు

# వెల్లివిరిసిన మానవత్వం

## మృతుని కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచినా గ్రామస్తులు

**సికే న్యూస్ అడ్డగూడూర్ ప్రతినిది(రాజు)ఫిబ్రవరి06:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన గుజ్జరి మధు ఇటీవల కాలంలో మృతి చెందాడు గ్రామంలోని యువత మహిళా సంఘాల నాయకులు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వం ఇంకా బ్రతికే ఉంది అని గ్రామస్థులు నిరూపించారు వివరలలోకి వెళితే చత్రపతి యూత్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు 5500 /- రూపాయలు లక్ష్మీదేవి కాల్వ గ్రామ మహిళలు 6500/- రూపాయలు అదే గ్రామానికి చెందిన ఎస్ ఎస్ సి 2009- 2010 బ్యాచ్ విద్యార్థులు 5000 /- రూపాయల ఆర్థిక సాయం చేశారు మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బండి మంగతాయి బొమ్మగాని అంజమ్మ బండి రమణ కంబాల



మల్లమ్మ కంచనపల్లి గీతారాణి బండి యాదమ్మ నలమాద ఎల్లమ్మ నలమాద నాగమ్మ కన్నబోయిన నరసయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు,

## తిరుమల సూపర్ మార్కెట్ ఘనంగా ప్రారంభోత్సవం



**సి కె న్యూస్ ప్రతినిధి: రాజ్ కుమార్**
తుర్కయంజాల్ మున్సిపాలిటీలో తిరుమల లిసూపర్ మార్కెట్ ( బ్రాహ్మణపల్లి రోడ్ ) ప్రారంభవోత్సవానికిలి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి పాల్గొన్న కౌన్సిలర్ మరియు తెలంగాణ పిసిసి సభ్యులు లిశ్రీ కాకుమాను సునీల్లియాజమాన్యం వారు మహేష్ మాట్లాడుతూ ఒకసారి మా సూపర్ మార్కెట్లో షాపింగ్ చేయండి ప్రజలకు అందుబాటు ధరలు ఉంటుందని యజమాన్యం వారు కోరారు

## ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం అవమానకరం.

- ఆదివాసి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మ దగ్ధం చేయటం పట్ల తీవ్ర అభ్యంతరం.
- మహాజన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు.
- కంగాల రమణకుమారి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 06,**కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ను ఓడించిన నాయకులు వీరయ్య మెప్పుకోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నారని వీరయ్య గెలిచి ఉంటే మంత్రి అయ్యేవాడని ఎవరేంటో వీరయ్యకి తెలుసునని మహాజన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణ కుమారి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆమె ఓ ప్రకటనలో మాట్లాడుతూ... ఆదివాసి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మ దగ్ధం చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని ఆదివాసి దిష్టిబొమ్మ దగ్ధం చేయడమేంటని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసీల ప్రజలు నాయకులు గమనించాలని ఇవాళ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం రేపు మన అస్తిత్వాని కే ప్రమాదం ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు. దగ్ధం చేసిన కార్యక్రమంలో ఆదివాసీలు లేకపోవడం అధిపతి కులాల ధోరణి అద్దం పట్టినట్టు కనిపిస్తుందని ఆమె అన్నారు ఆదివాసి ప్రాంతాన్ని ఆదివాసీ లే పరిపాలించు కోవాలని కానీ ఆధిపత్య కులాల గుప్పెట్లో రాజకీయ చక్రం తిరుగుతుందని ఆది వాసులకు చిన్నాచితక పదవులు ఇచ్చి వెనుక భాగాన ఎక్కడో ఉంచుతున్నారని ముందు వరుసలో ఆధిపత్య కులాల అగ్ర నాయకుల పెత్తనం కనిపిస్తుందని ఆమె మండిపడ్డారు. ఇప్పటికైనా ఆదివాసీ ప్రాంతాల్లో ఆదివాసీ నాయకులు అగ్రభాగాన ఉండి ఈ ప్రాంత మనుగడ కోసం అభివృద్ధి కోసం ఆదివాసి చట్టాల రక్షణ కోసం పనిచేయాలని ఆదివాసి ఎమ్మెల్యేలకు రక్షణ కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు

## ఎంపీ నిధులతో విద్యుత్ దీపాలకు రెండు లక్షల 20 వేల రూపాయలు మంజూరు

**హర్షం వ్యక్తం చేసిన అడ్డగూడూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**సికే న్యూస్ అడ్డగూడూరు ప్రతినిధి(రాజు)ఫిబ్రవరి06:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు పట్టణానికి గతంలో భువనగిరి ఎంపీగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉన్న సమయంలో ఎంపీ నిధుల నుంచి విద్యుత్ ద్వీపాలకు 2,20,000 /- రూపాయలతో అడ్డగూడూరు గ్రామ పంచాయతీకి మంజూరు చేశారు విద్యుత్ విధి దీపాలు అడ్డగూడూరు పట్టణానికి మంజూరు చేసిన మంత్రివర్యులు కోమటిరెడ్డి కి అడ్డగూడూరు కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు బుధవారం నాడు అడ్డగూడూరు పట్టణంలోని ప్రధాన కూడలిలో విద్యుత్ ద్వీపాలను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి గూడెపు పాండు మారిశెట్టి మల్లేష్ బాలెంల సాగర్ నాగులపల్లి రమేష్ బాలెంల సురేష్



కడారి రమేష్ చుక్క యాదగిరి బండారి నవీన్ ఆసర్ల బీరుమల్లు పూల పెల్లి కుశలవ రెడ్డి ఆసర్ల మత్స్యగిరి డప్పు యాదగిరి పయ్యావుల సాయికుమార్ నాగులపల్లి బీరప్ప బాలెంల మహేందర్ పరశురాములు విష్ణు తదితరులు పాల్గొన్నారు

## పాలమూరు ప్రజా దీవెన సభ లో పాల్గొన్న మంత్రి జూపల్లి ప్రధాన అనుచరులు



**సీ కే న్యూస్ ప్రతినిధి కొల్లాపూర్:**చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఎంవిఎస్ కాలేజీ గ్రౌండ్ లో బుధవారం జరిగిన పాలమూరు ప్రజా దీవెన సభ లో పాల్గొన్న చిన్నంబావి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుతున్న పాలమూరు ప్రజా దీవెన సభ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్న సభలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు జంగ,బీచుపల్లి యాదవ్ రంజిత్ వడ్డెమాను బిచ్చన్న తదితర చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## పేదలకు తోపుడు బండ్లు పంపిణి.

**సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )**ఈరోజు ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు దామచర్ల జనార్దన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శా ససనభ్యులు శ్రీ దామచర్ల జనార్దన్ మరియు వారి కుటుంబ సభ్యులు చేతుల మీదగా 50 మంది పేద ప్రజలకు సుమారుగా 7.50 లక్షల విలువ గల తోపుడు బండ్లను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో దామచర్ల జనార్దన్ సతీమణి దామచర్ల నాగ సత్యలత , కుమార్తె దామచర్ల అనిషా మంత్రి శ్రీనివాసరావు,కొఠారి నాగేశ్వరావు,గోరంట్ల అనురాధ,దామచర్ల జనార్దన్ ట్రస్ట్ సభ్యులు నిడమానూరి పావని, షైక్ అరిఫా,బెజవాడ మురళి, కుర్రా అయ్యప్ప,మలినేని




కోటేశ్వరరావు,కోటపూరి చిరంజీవి తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఆధ్యాత్మిక చింతన తోనే మనిషికి సంతోషం....



**ఆదిలాబాద్ జిల్లా సికే న్యూస్ ప్రతినిధి కే దత్తు..**
ప్రతి మనిషి కూడా మద్యం మాంసాం చెడు వ్యాసనాలకు దూరం కావడం వాళ్ళ నిజం జీవితంలో కుటుంబాల్లో అనలేని సంతోషం కుటుంభం లో అభివృద్ధి జరుగుతుంది అని శ్రీ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభయూరాలు చిర్యాల సువాషిని అన్నారు ఆమె ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం మండగడ గ్రామంల్లో గత వారం రోజులపాటు జరిగిన ఆధ్యాత్మిక పాలు కార్యక్రల్లో పాల్గొన్నన్నారు జైనథ్ మండలం మాండగడ గ్రామంలో శ్రీ సద్గురు బాజీరావ్ మహారాజ్ భవ్య జ్ఞానేశ్వరి పారాయణ సప్తహ వేడుకలు ఘనంగా కొనసాగాయి. బుధవారం సప్తహ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సప్తహ కార్యక్రమాలతో గ్రామాలలో ఆధ్యాత్మికత వెళ్ళు విరుస్తుందని పేర్కొన్నారు. ఆధ్యాత్మికతలోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు ఆమె వెంట పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు అంతకు ముందు శోభా యాత్రలో పాల్గొని ప్రతేక పూజలు చేశారు ఆమెను సెల్వతో ఘనంగా సన్మానం చేశారు గ్రామస్తులు ఆమె వెంట మాజీ మార్కెట్ చార్మెన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శిరిడి పుష్కర ద్వారక సాయిబాబా సప్తమ వార్షిక మహోత్సవం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 06,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక లో శ్రీశ్రీశ్రీ శిరిడి పుష్కర ద్వారకా సాయి బాబా వారి మందిరంలో సప్తమ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు ఉదయం 9 గంటల లకు శ్రీ లక్ష్మి గణపతి, దుర్గామాత ,మరియు కుబేర హెూమం లు వంటి ప్రత్యేక పూజల , అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు మాట్లాడుతూ పిలిస్తే పలికే దైవం సాయిబాబా అని వారి సన్నిధిలో సప్తమ వార్షికోత్సవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా సాయంత్రం ఐదు గంటల నుండి బాబా వారిని గ్రామ పురవీధుల్లో సన్నాయి వాయిద్యాలు, నృత్యాలు, కోలాటాలు, కాంతారా వేషధారణ తో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాబా ఆలయానికి నిత్యం సేవలందిస్తూ కొన్ని సంవత్సరాల నుండి ఆలయానికి పువ్వులు సరఫరా చేస్తున్న అన్నెం కుటుంబాన్ని ఈ సందర్బంగా ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా అన్నెం సత్యనారాయణ, సుదీర్ మాట్లాడుతూ బాబా ఆలయానికి సేవ చేయటం మా పూర్వ జన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టాలిచ్చిన వారికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలి.

- పేదలకు ఇళ్ళస్థలాలు సాధించిన ఘనత సిపిఎందే....
- సిపిఎం సీనియర్ నాయకులు కాసాని అయిలయ్య,
- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సాయి కౌశిక్ ,మార్చి 06,**
కొత్తగూడెం మున్సిపాలిటీలో పట్టాలి ఇచ్చిన వారికి తక్షణమే స్థలం చూపించి లబ్ధిదారులకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం సీనియర్ నాయకులు కాసాని అయిలయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు.
పాత కొత్తగూడెంలో పేదలకు పంచడానికి ప్రభుత్వం కేటాయించిన ఖాళీ స్థలాన్ని సిపిఎం ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1997 నుండి అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని సిపిఎం నిర్వహించిన దశలవారి పోరాటాల ఫలితంగా ఆనాటి ప్రభుత్వం పాత కొత్తగూడెంలో 40 ఎకరాల భూమి కొనుగోలు చేసిందని వారు గుర్తు చేసారు. కొనుగొలు చేసిన భూమిని పేదలకు పంచకుండా తాత్సారం చేస్తుంటే మరొ ధఫా పోరాటం నిర్వహించి అధే స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు నిర్మిస్తానని హామిని సాధించామని తెలియచేసారు. 836 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఇంటి నిర్మాణం పూర్తికాక ముందే బోగస్ డ్రా పేరుతో ప్రజలను మోసం చేస్తే దానికి వ్యతిరేకంగా పోరాటం చేసి అనర్హులకు కేటాయించిన ఇళ్ళను రద్దు చేసేంత వరకు అధికారులపై సిపిఎం ఒత్తిడి చేసిందని వారు గుర్తు చేసారు. ఆ తర్వాత పాత కొత్తగూడెంలలో ఉన్న ఖాళీ స్థలాన్ని పేదలకు పంపిణీ చేసి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం సహకారం అందించాలని పలుమార్లు ఎమ్మార్వో, కలెక్టర్ కార్యాలయాల ముందు సిపిఎం ఆందోళన చేసిన ఫలితంగా గత ప్రభుత్వం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో 800 మందికి 77 గజాల చొప్పున స్థలం కేటాయిస్తూ పట్టాలు ఇచ్చిందని వారికి స్థలం మాత్రం చూపించలేదని వారు అన్నారు. ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చిందని ఆ హామీలో భాగంగా గత ప్రభుత్వం ఎవరినైతే లబ్ధిదారులను గుర్తించి పట్టాలిచ్చిందో వారికి స్థలం చూపించి అందులో ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి తక్షణమే లబ్ధిదారులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో లబ్దిదారులను కలుపుకొని డబుల్ బెడ్ రూం మొండి గోడలపై ఎర్ర జెండాలు ఎగరవేసి పేదలకు పంపిణీ చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ డి వీరన్న సందకూరు లక్ష్మి, జునుమాల నగేష్, నందిపాటి రమేష్, దనియాకుల శివ, ముత్తేష్, ఎస్కె సాహెబి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

- ట్రాక్టర్ యజమాని చేగోని సందీప్ పై కేసు నమోదు
- ట్రాక్టర్ ను సీజ్ చేసిన అడ్డగూడ ఎస్ఐ డి నాగరాజు



**సికే న్యూస్ అడ్డగూడూర్ ప్రతినిధి(రాజు)ఫిబ్రవరి06:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం చిర్ర గూడూర్ గ్రామానికి చెందిన చేగోని సందీప్ తండ్రి చంద్రమౌళి అనే వ్యక్తి అడ్డగూడూరు మండల పరిధిలో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తన యొక్క సోనాలిక ట్రాక్టర్ తో బిక్కేర్ వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండన్న పక్క సమాచారం మేరకు అడ్డగూడూరు ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి అతన్ని మరియు ట్రాక్టరు ను పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను సీజ్ చేయడం జరిగిందని అడ్డగూడూరు ఎస్సై డి నాగరాజు తెలిపారు ఇకనుంచి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు

## మకరాజ్ పేట ఉన్నత పాఠశాల లో మాక్ పోలింగ్ బూత్ ను పరిశీలించిన జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ



సి కే న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 06:మెదక్ జిల్లా, చేగుంట మండలంలోని మక్కరాజ్ పేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు విద్యార్థులు మాక్ పోలింగ్ నిర్వహించారు.

ఈ మాక్ పోలింగ్ ఎన్నికలను జిల్లా విద్యశాఖాధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజీ రెడ్డి, ఎంపిడిఓ చిన్న రెడ్డి లు పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు అమర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యతను తెలుపడానికి ఈ మాక్ పోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. మరియు ఓటు హక్కు ద్వారా మంచి నాయకులను ఎన్నుకొని మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని, అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండి కవిత విశ్వేశ్వర్ ,ఉపాధ్యాయులు వెంకట్ రామ్ రెడ్డి, పాండు, మనోహర్, శ్రీనివాస్, సలీం, ఉమరని, సరిత, రమ్య శ్రీ, రేఖ . మాజీ విద్య కమిటీ చైర్మన్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బిసి వాట సాధనకై చేపట్టిన పాదయాత్ర 100 వ రోజుకి చేరింది


- హైదరాబాద్ లోకి అడుగిడిన వారికి స్వాగతం పలికిన
- విన్నపం ఓ పోరాటం వ్యవస్థాపకులు చీకూరి లీలావతి



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 06: చట్టసభల్లో బిసి వాట సాధనకై చేపట్టిన పాదయాత్ర ఆరో రోజు 100 కిలోమీటర్ల పూర్తిచేసుకుని హైదరాబాదుకి అడుగుపెట్టిన సైనికులకు విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతీ వారిని ఘన స్వాగతంతో ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గన్ పార్క్ అమరవీరుల స్థూపం,జల దృశ్యం కొండా లక్ష్మణ్ బాపూజీ,టాంక్ బండ్ మహనీయుడు మాజీ మంత్రి మాజీ గవర్నర్ పుంజాల శివశంకర్ కు నివాళి అర్పించి ఇందిరా పార్క్,ఉస్మానియా యూనివర్సిటీ మీదుగా సాగుతుందని ఇట్టి పాదయాత్ర మార్చి 1న మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలం మిరిగోన్ పల్లి గ్రామం బి.సి వీరుడు పండుగ సాయన్న విగ్రహం వద్ద నుండి ప్రారంభమైన మహా పాదయాత్ర కు సామాజిక కార్యకర్తలను, ప్రగతిశీలవాదులను ఈ బి.సి మహా పాదయాత్రలో పాల్గొనేటట్లు చేసి ఉద్యమానికి మద్దతుగా సాయిని నరేందర్ ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్, మేకపోతుల నరేందర్ గౌడ్,(తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు)బత్తుల సిద్దేశ్వర్లు (హిందూ బి.సి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు)ఆల్ ఇండియా ఒబిసి జాక్ వైస్ చైర్మన్లు వెలుగు వనిత ఏటిగడ్డ అరుణ పటేల్ పటేల్ వనజ మట్ట జయంతి బీసీ నాయకులు పాల్గొన్నారు.

## సుస్థిర ప్రభుత్వం సమర్ధ నాయకత్వం బిజెపి పార్టీకి సాధ్యం..

**బిజెపి జిల్లా కమిటీ సభ్యులు పసుపునూరి వీరేశం**



సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 06:మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పది సంవత్సరాల పాలనలో జటిలమైన సమస్యలను పరిష్కరించడం జరిగింది.ఒకటి జమ్ము కాశ్మీర్లో 370 ఆర్టికల్ ఎత్తివేసి జమ్మూ కాశ్మీర్ ప్రజలకు స్వేచ్ఛ కల్పించడం జరిగింది.రెండు సుప్రీంకోర్టు తీర్పుతో అయోధ్యలో రామ మందిరం నిర్మాణం చేపట్టడం జరిగింది.మూడవది ముస్లిం మహిళలకు సంబంధించి ట్రిపుల్ తలాకు రద్దు చేయడం జరిగింది.అలాగే మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.దేశవ్యాప్తంగా దాదాపు 50 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల రూపాయల వైద్య సదుపాయం కల్పించడం,దాదాపు 50 కోట్ల మందికి నెలకి ఒక్కొక్కరికి ఐదు కిలోల బియ్యం ఐదు సంవత్సరాలు పాటు రేషన్ షాపు ద్వారా ఇవ్వడం జరిగినది.రైతు సమన్ నిధి ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి 6000 రూపాయలు ఇవ్వడం,ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా పట్టణాలలో ఇండ్లకు రెండు లక్షల 50 వేలు రూపాయలు ఇవ్వడం,దేశవ్యాప్తంగా రోడ్ల నిర్మాణం దేశవ్యాప్తంగా 100 వందే భారత్ సూపర్ ఫాస్ట్ రైళ్లు ప్రవేశ పెట్టడం విశ్వకర్మ ద్వారా 16 రకాల చేతి వృత్తుల వారికి లక్ష రూపాయల రుణం ఇవ్వడం,దేశవ్యాప్తంగా అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనకబడ్డ వారికి విద్య ఉద్యోగ రంగంలో 10 శాతం రిజర్వేషన్ కల్పించి ఇలా ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి సమర్ధ నాయకత్వం సుస్థిర ప్రభుత్వాన్ని అందిస్తున్న ఘనత మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. ప్రపంచంలోనే ఒక అగ్ర నాయకుడిగా ఎదిగిన ఘనత మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కావున ఏప్రిల్ లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో సుస్థిర ప్రభుత్వం సమర్ధ నాయకత్వం కోసం భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వవలసిందిగా ప్రకటన ద్వారా కోరుతున్నాను..

# జె కె సి టి ఏర్పాటు చేసిన క్రికెట్ నెట్ ప్రాక్టీస్.

## ప్రారంభించిన ఐటీడీఏ పీవో కావూరి చైతన్య, ఓఎస్డి ఉమామహేశ్వర్ రెడ్డి.



సీ కే న్యూస్ చింతూరు ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 06,అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 3.5 లక్షల వ్యయంతో జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన క్రికెట్ ప్రాక్టీస్ నెట్ కోర్టును బుధవారం ఐటీడీఏ పీవో కావూరి చైతన్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తొలుత జెకె సిటీ ట్రస్ట్ అధ్యక్షులు జమాల్ ఖాన్ శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. పాఠశాల ప్రధాన ద్వారం నుండి లోపలి వరకు విద్యార్థిని విద్యార్థులు పూలతో ఘనంగా ఆహ్వానం పలికారు. గిరిజన సాంప్రదాయ డోలు కొమ్ముల నృత్యాలతో మధ్య పీవో, ఓఎస్డి జమాల్ ఖాన్ లను ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం లాంగ్ జంప్ కోర్టును విద్యార్థులతో కట్ చేయించి ప్రారంభించారు. క్రికెట్ ప్రాక్టీస్ రెండో భాగాన్ని చింతూరు ఎంపీపీ ఆమల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయించారు . తదుపరి ఐటీడీఏ పీవో చైతన్య, ఓఎస్డి మహేశ్వర్ రెడ్డి క్రికెట్ బౌలింగ్ బ్యాటింగ్ చేశారు . అనంతరం ఏర్పాటు చేసిన సభ వేదికపై జెకె సిటీ ట్రస్ట్ అధ్యక్షులు జమాల్ ఖాన్ మాట్లాడుతూ ఆటలు ఆడుతూ పాఠాలు నేర్చుకుంటూ పైకి ఎదగాలని ఆటలు ఆరోగ్యాన్ని ఇస్తే గురువులు నేర్పే విద్య మంచి జీవితాన్ని ఇస్తాయన్నారు. మంచి పనులకు దైవం ఎప్పుడు తోడుగా ఉంటుందని చెడు వ్యసనాలను విడనాడి మంచి మార్గం వైపు పయనించాలన్నారు. కులాలు లేవు మతాలు అనే తారతమ్యాలు లేకుండా అందరూ ఒక తల్లి బిడ్డల్లా కలిసిమెలిసి ఉండాలని తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. సెల్ఫోన్ వాడకం నేడు యువతలో చెడు భావాలను రేకెత్తించేలా ఉన్నాయని వాటితో మంచి మార్గాలను ఎంచుకునేలా వాటిని వినియోగించుకోవాలన్నారు. నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలకు దగ్గర కాకుండా ఇటువంటి క్రీడా ప్రాంతాల్లో యువకులు దృష్టి పెట్టి శ్రద్ధతో క్రీడల్లో రాణిస్తే క్రీడా కోటాల్లో కూడా మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు. చింతూరు క్రికెట్ యూత్ అసోసియేషన్ యువకులు క్రికెట్ ప్రాక్టీస్ కోర్టు కావాలని కోరిన వెంటనే తాను ముందుండి ఖర్చుకు వెనుకాడకుండా సహకారం అందించడం జరిగిందని మంచి మనసుతో యువకులు కోరిన ఒక మంచి పనికి తాను చేసిన ఈ సాయం చాలా మంచిదని ఇటువంటి వాటికి తాను ఎప్పుడు సహాయం చేసేందుకు ముందు ఉంటానన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం కొరకు వంట పాత్రలు కావాలని కోరిన వెంటనే 40 వేల రూపాయల వ్యయంతో వాటిని ఏర్పాటు చేసి అందించామన్నారు. అదేవిధంగా దశాబ్దాల కాలం నుండి పాటుపడిన పాఠశాల ఆవరణంలో ఉన్న శిథిలావస్థ భవనానికి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని పాఠశాల సిబ్బంది యువకులు కోరిన మేరకు తాను వెంటనే గ్రంథాలయ నిర్మాణాన్ని చేపడతామన్నారు. వైఎస్ ఎంపిపి చిన్ని మాట్లాడుతూ జమాల్ ఖాన్ ఎంతోకాలంగా తనకు పరిచయం ఉన్న వ్యక్తి అని తాను ఎందరినో రోగులను ఆయన వద్దకు పంపి అతను ఇచ్చిన ఆయుర్వేద మందులతో వ్యాధులు నయమైనాయని సహాయం చేసే గుణం అతనిలో ఉందని 2022 లో నాలుగు మండలాల్లో సంభవించిన వరదలకు గురైన నిర్వాసిత కుటుంబాలకు ఆయన నిత్యాసరాలు అందించి ఎంతో సహాయపడ్డరు అని తెలిపారు. అనంతరం పలువురు ప్రముఖులు జమాల్ ఖాన్ గారి సేవలను కొని ఆడారు. తదుపరి చింతూరు క్రికెట్ అసోసియేషన్ యూత్ మరియు పాఠశాల సిబ్బంది జమాల్ ఖాన్ను శాలువాతో సన్మానించి మెమెంటోను అందించి ఘనంగా సత్కరించారు. జాతీయస్థాయిలో వెయిట్ లిఫ్టింగ్ లో ప్రతిభ కనబరిచి అనేక మెడల్ను సాధించిన స్థానిక కస్తూరిబా విద్యార్థిని మధుచందన, కోచ్ గంగాధరును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిబాబు, ఎంఈఓ లక్ష్మీనారాయణ, సీఐ గజేంద్ర కుమార్, సిపిఎం మండల కార్యదర్శి సీసం సురేష్,టి.డి.పి మండల అధ్యక్షుడు ఇ ల్లా చిన్నారెడ్డి, ఒడిస్సా రాష్ట్రం మల్కాన్గిరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ ఫారుక్ ఖాన్, కుంట క్రికెట్ అధ్యక్షులు ఉమా రెడ్డి, పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్యామల సుబ్బయ్య, జెకె సిటీ ట్రస్ట్ సెక్రటరీ ఏం డి, ఇమ్రాన్ ఖాన్, ట్రస్ట్ ఇన్చార్జి సుభాని, సిబ్బంది శేఖర్, క్రికెట్ యూత్ సభ్యులు రియాజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి,పట్టాభిషేకం,ముక్కోటి ఉత్సవాల ఏర్పాట్ల పై, ఆలయ అధికారులతో సమీక్ష సమావేశం



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 06,తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు మరియు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులు, శ్రీరామ నవమి, పట్టాభిషేకం, ముక్కోటి ఉత్సవాల ఏర్పాట్ల పై, ఆలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

సమావేశంలో దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ కూరాకుల జ్యోతి, సూపర్డెంట్ ఇంజనీర్ మల్లికార్జున్ రెడ్డి, స్థపతి, దేవాదాయ శాఖ సలహాదారు శ్రీవల్లి నాయగం, ఆర్డీవో దామోదర్ రావు, ఈవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సి కె న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన పెంట్లవెల్లి ఎంపీడీవో ప్రసన్న కుమారి



జర్నలిస్టులు ప్రజా సమస్యలపై పనిచేయాలి
నిమిషంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అప్డేట్ సీ కే న్యూస్ నుంచే
జర్నలిస్టుల రంగం సమాజంలో చాలా కీలకమైన అంశం
పెంట్లవెల్లి మండల ఎంపీడీవో ప్రసన్న కుమారి

సీ కే న్యూస్ ప్రతినిధి తరుణ్ పెంట్లవెల్లి:కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోనీ పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో ప్రసన్న కుమారి చేతుల మీదుగా నూతన సి కె న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది అనంతరం ఎంపీడీవో ప్రసన్న కుమారి వార్తా విషయంలో ఎప్పటికప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటగా రాష్ట్రంలో జరిగే ప్రతి విషయాన్ని అతి త్వరగా ప్రజలకు చేర్చే ఏకైక పత్రిక సి కె న్యూస్ అని ఆమె అన్నారు అలాగే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా వార్త కథనాలను ప్రజలకు అంది స్తుందని ఆమె తెలిపారు అనంతరం స్థానిక సీ కే న్యూస్ జర్నలిస్టు తరుణ్ మాట్లాడుతూ అధికారుల విషయంలో ప్రజల విషయంలో ఎల్లప్పుడూ తన వంతు వార్త రూపంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అదేవిధంగా మండల కేంద్రం అభివృద్ధి వైపు ప్రయాణించేలా అనేక సమస్యలపై తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు అలాగే పత్రికా రంగం చాలా కీలకమైన అంశం ప్రతి మనిషికి అవసరపడే రంగం జర్నలిస్టు రంగం అని ఆమె అన్నారు కార్యక్రమంలో పెంట్లవెల్లి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు

## తక్షణమే ప్రభుత్వ చర్ల ఆసుపత్రిలో ఇద్దరు స్వీపర్స్ ని నియమించాలి.

- నూతనంగా నిర్మించిన సీమాంగ్ సెంటర్ వార్డుని ఓపెనింగ్ చేయాలి.
- బిల్డింగ్ అధికారికంగా ఓపెనింగ్ చేసేంతవరకు ప్రజల అవసరాల రిత్యా వైద్యం చేసేందుకు ఉపయోగించాలి
- పెండింగ్ లో ఉన్న వైద్య సిబ్బంది వేతనాలను విడుదల చేయాలి.
- ఎమ్మార్వో కార్యాలయం అధికారికి విన్నపం.
- సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పార్టీ చర్ల మండల కమిటీ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 06, చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని సమస్యలు పరిష్కారం చేయాలని మండల రెవెన్యూ కార్యాలయం లోని అధికారికి సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంద పార్టీ నాయకులు కొండ చరన్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో చర్లలో విపరీతమైన విష జ్వరాలతో ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు అయినప్పటికీ ఉన్నంతలో డాక్టర్లు అందుబాటులో ఉంటూ శక్తి మేరకు సంతృప్తికరంగా వైద్యం అందిస్తున్నారని అన్నారు రోగుల సంఖ్య అధికం అవ్వడం వల్ల ప్రస్తుత ఆసుపత్రి కెపాసిటీ బెడ్లు సిబ్బంది సరిపోవటం లేదని అన్నారు అందుకని తక్షణమే అదనంగా ఇద్దరు స్వీపర్లని నియమించాలని, అధికారికంగా ఓపెనింగ్ చేయని సీమాంగ్ సెంటర్ వార్డు, బిల్డింగ్ ని ప్రజల అవసరాలు రిత్యా ఉపయోగించాలని కోరారు వీలైనంత త్వరగా నిర్మించిన ఆ బిల్డింగ్ ని అధికారికంగా ఓపెనింగ్ చేయాలని కోరారు నెలల తరబడి పెండింగ్లో ఉన్న వైద్య సిబ్బంది జీతాలు విడుదల చేయాలని కోరారు లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.



## పీఎస్ఆర్ లెవెన్, సమీర్ లెవెన్, రేగుబల్లి,డిపో లెవెన్ జట్ల విజయం.

- రసవత్తరంగా క్రికెట్ పోటీలు.
- నువ్వా నేనా అన్నట్లుగా పోటాపోటీ మ్యాచెస్.
- ప్రేక్షకులకు వీనుల విందుగా పోటీలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 06, భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న రాజీవ్ గాంధీ మూడవ అంతర్రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో భాగంగా బుధవారం నాడు జరిగిన మ్యాచుల్లో నాలుగు జట్లు గెలుపొందాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన పి ఎస్ ఆర్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 72 పరుగులు సాధించారు. ఈ జట్టులోని పవన్ 22, పవన్ 19 పరుగులు సాధించారు. దీనికి ప్రతిగా పెస్టిసైడ్స్ జట్టు 8 వికెట్లు కోల్పోయి 44 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలయ్యారు. ఈ మ్యాచ్లో మూడు వికెట్లు సాధించిన వినోద్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ అవార్డును ప్రముఖ విద్యావేత్త, పట్టణ పుర ప్రముఖులు, సేవా తత్పరులు జ్యోతి కాన్వెంట్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి అందజేశారు.

రెండవ మ్యాచ్లో సమీర్ లెవెన్ జట్టు నిర్ణీత 10 ఓవర్ల లో 6 వికెట్లు కోల్పోయి 100 పరుగులు సాధించారు. ప్రత్యర్థి జట్టు అయిన శ్రీరాంపురం జట్టు కేవలం 51 రన్స్ చేసి ఓటమి పాలయ్యారు. సమీర్ లెవెన్ జట్టు లోని బల్లు బాబు 28, అజయ్ సాయి 14 పరుగులు సాధించారు. ఈ మ్యాచ్లో నాలుగు వికెట్లు సాధించిన శంకర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్లో శ్యామ్ లెవెన్ జట్టుపై రేగుబల్లి లెవెన్ జట్టు గెలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన రేగుబల్లి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 72/7 పరుగులు సాధించారు. అనంతరం శ్యామ్ లెవెన్ జట్టు కేవలం నాలుగు పరుగులు తేడాతో ఓటమి పాలయ్యారు. అత్యంత ఆసక్తికరంగా జరిగిన ఈ మ్యాచ్లో మూడు వికెట్లు తీసిన శ్రీరామ్ మేన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపిక అయ్యాడు. సాయంత్రం జరిగిన మరో మ్యాచ్లో లీయో లెవెన్ జట్టు పై డిపో లెవెన్ జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన లియో జట్టు నిర్ణీత 10 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 42 పరుగులు సాధించారు. ప్రతిగా డిపో లెవెన్ జట్టు మూడు వికెట్ల నష్టానికి 46 పరుగులు సాధించి విజయం సాధించారు. ఈ చెట్టు లోని నాగ మూడు వికెట్లు సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యాడు. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో టోర్నమెంట్ వ్యవస్థాపకులు పొలమూరి బసవరాజు, కాపుల శ్రీను(ఏసు), తెల్లం నరేష్, మణికంఠ, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.